
# అనంతోపనిషత్

(టీకా-తాత్పర్య-నిగూఢ భావార్థములతో)



క్షరాక్షర విలక్షణ

## మోసా చక్రపాణి

శ్రీ నిత్య సత్య శాశ్వతాతీతాచల వ్యర్థ బాహ్యబ్రహ్మణేనమః

# అనంతోపనిషత్

(టీకా-తాత్పర్యము-నిగూఢ భావార్థములు)

శ్రీ శివరామ దీక్షిత అచలగురు సంప్రదాయమునకు
అనువుగా నిగూఢభావార్ధము విశ్లేషించబడినది.


**విశ్లేషకులు :**

పరిపూర్ణభావ భాషాకోవిద, అచల వాఙ్మయ వాచస్పతి,
క్షరాక్షర విలక్షణ

**శ్రీ మోసా చక్రపాణి ఆచార్యులు.**



**ద్వితీయ ముద్రణ :**

గురుసేవా విశిష్ఠ, నిరామయానంద
శ్రీ ఊళ్ళ అప్పారావాచార్యుల వారి ప్రియశిష్యులు
విమలాంబ శ్రీమతి బడే వాణమ్మ సమేత సమరస నిర్మలానంద
శ్రీ బడే పోలరాజు నాయన గారి ద్రవ్య సహాయంతో ముద్రించబడి,
**అచలబోధాచార్య శ్రీ భీంపల్లి గడ్డెయార్య కేంద్రభక్త సమాజం**
(రిజిష్టర్డు) వారిచే
పూర్ణగురు సార్వభౌమ **శ్రీరావాడ పైడి కొండాచార్యుల** వారి
27వ వార్షికారాధన
**గురుపూజా మహోత్సవము** లో ప్రచురించబడెను.

అంకితం : పూజ్యశ్రీ పితృదేవుల వారి దివ్య పాదార విందములకు

కాపీరైటు : రిజర్వుడ్

ప్రథమ ముద్రణ : జనవరి, 2002, 500 కాపీలు
(విమలానంద శ్రీ దాసరి లోకనాథం (అక్కుపల్లి) గారి ద్రవ్య సహాయంతో ముద్రించబడెను)

ద్వితీయ ముద్రణ : అక్టోబరు 2002, 500 కాపీలు

ప్రాప్తిస్థానము :

1) అచలబోధాచార్య శ్రీ భీంపల్కి గడ్డెయార్య కేంద్ర
భక్త సమాజం (రిజష్టర్డు)
డోర్ నెం. 2-15-25/3, సెక్టరు 9,
ఎం.వి.పి. కోలనీ, విశాఖపట్నం - 530 017.


2) పూర్ణబోధాచార్య శ్రీ మోసా పోతయ దేశికేంద్ర
అచలాశ్రమం - బైపల్లి గ్రామం,
అక్కుపల్లి పోస్టు, శ్రీకాకుళం జిల్లా - 532 219.

3) నిరామయానంద శ్రీ ఊళ్ళ అప్పారావాచార్యులు
డోర్ నెం. 40-6-4, తిక్కవానిపాలెం,
కంచరపాలెం పోస్టు,
విశాఖపట్నం - 530 008.

మూల్యం : రూ. 25/-

ముద్రణ : అనుపమ ప్రింటర్సు
ఎం.వి.పి. కోలనీ, విశాఖపట్నం - 17.
ఫోన్ : 0891-531289

# శ్రీమద్బృహద్వాశిష్ఠ సిద్ధాంత నిర్ధారణోద్ధారకులైన
# అచలగురు పరంపర శాఖోద్భవ సంస్థాపకులు



శ్రీమద్రామడుగు శివరామ దీక్షితులు



శ్రీమద్భాగవత కృష్ణదేశికేంద్రులు



శ్రీసాధూరాం బహద్దూర్ దేశికేంద్రులు



అచలబోధాచార్య శ్రీ భీంపళ్ళి గద్దెయ దేశికేంద్రులు


# పూర్ణగురు భక్తసమాజం పీఠాధిపతులు
## బైపల్లి,   శ్రీకాకుళం జిల్లా.



పూర్ణబోధాచార్య
శ్రీ మోసా పోతయ దేశికేంద్రులు



మాతాజీ
శ్రీమతి పోలమమలాంబ



వేదాంత కవితా విశారద, అతీత భావకవిరత్న బిరుదాంకితులు
నిర్గుణాతీత
శ్రీ మోసా వాసుదేవరావాచార్యులు

# గ్రంథకర్త



పరిపూర్ణభావ భాషాకోవిద, అచల వాఙ్మయ వాచస్పతి

క్షరాక్షర విలక్షణ

**శ్రీ మోసా చక్రపాణి ఆచార్యులు**

# గ్రంథ ముద్రణకర్త
# గురువంశ పరంపర పీఠాధిపతులు



పూర్ణబోధాచార్య
శ్రీ భీంపల్లి చిన్నయ దేశికేంద్రులు



సత్యప్రబోధనాచార్య
శ్రీ రావాడ సూర్యనారాయణ దేశికేంద్రులు



పూర్ణగురు సార్వభౌమ
శ్రీ రావాడ పైడికొండాచార్యులు



గురుసేవా విశిష్ఠ, నిష్కళానంద
శ్రీ నిడిగట్ల సన్యసాచార్యులు

డా॥ కూన దయానంద స్వామి 13-7-2003

# ఉపోద్ఘాతం

ఉపనిషత్తులకు భావార్థము వ్రాయడమంటే సాహసోపేతమైన కార్యమే ! అయినా సాహసించాను. పితృదేవుల అనుగ్రహం, మాతాజీ ప్రేమామృతం, అగ్రసోదరుల ఆశీస్సులు మెండుగా ఉన్నందుకు ఈ అనంతోపనిషత్‌కు అర్థము-తాత్పర్యము - భావార్థము వ్రాయగలిగాను. దీన్ని అచలగురు సంప్రదాయానికి అనువుగా తీర్చిదిద్దిన నా ప్రయత్నాన్ని పాఠకులు సహృదయంతో స్వీకరించాలని కోరుతున్నాను.

వేదవాఙ్మయము సామాన్యులకు అందుబాటులో లేదు. పండితప్రకాండులే దాన్ని స్పర్శించగలరు. అంతటి పాండిత్యము లేకపోయినప్పటికీ, నాకున్న కొద్దిపాటి భాషా జ్ఞానముతో, పెద్దల ఆశీస్సులతో, సంప్రదాయ బద్ధంగా వ్రాయగలిగాననే సంతృప్తిపడ్డాను. సంప్రదాయకులకు కూడా సద్విమర్శతో కూడిన విషయ పరిజ్ఞానము అందించగలిగాను. ఈ అనంతోపనిషత్ 108 ఉపనిషత్తులలో లేనందున ఇది నారాయణోపనిషత్ అంతర్భాగమై వుంటుందనీ, మతప్రచారకులు దీనిని అంగీకరించక, వేరుచేసి, ప్రచారములోనికి రాకుండా చేశారని మనపెద్దలు చెప్పేవారు. అయితే అచలగురు బోధకు యిందులోని భావాలు చాలా అనుకూలంగా ఉన్నందుకు, మన పూర్వీకులు చాలామంది దీనికి తాత్పర్యము వ్రాసి ప్రచురించివున్నారు. 1919సం॥లో మద్రాసులో అచ్చువేయబడిన "అనంతోపనిషత్ - తాత్పర్యము" మొదలుకొని మరికొంతమంది అనువదించిన వ్యాఖ్యానాలు కూడా చూశాను. అవి సూక్ష్మంగా తాత్పర్యము మాత్రమే వ్రాయబడ్డాయి. విపులీకరించలేదు. అధిక విద్యావంతులకు తప్ప సామాన్యభక్తునకు అది చాలదనే తలంపుతో విస్తృతంగా-పూర్తివివరణలు యిస్తూ, శివరామదీక్షితుల సంప్రదాయ ఒరవడికి అనుకూలంగా మలచుకొని వ్రాశాను. పెద్దలు నా సాహసాన్ని మన్నించాలని కోరుతున్నాను.

ఉపనిషత్తుల కోసం చెప్పాలంటే-ముందుగా వేదవాఙ్మయానికి పోవాలి. ఆనాటి "గీర్వాణ" భాషలో వేదాలు వ్రాయబడ్డాయి. వేదర్షులు వ్రాసిన నాలుగు వేదాలలో భరతజాతికి కావలసిన అన్నివిషయాలూ అందులో వున్నాయి. ఏవిషయాని కావిషయము వేరుచేయాలనే భావనతో తదనంతరం వచ్చిన వేదద్రష్టలు వాటిని 1180 భాగాలు చేశారు. ఋగ్వేదానికి 21 భాగాలు, యజుర్వేదానికి 109 భాగాలు, సామవేదానికి 1000 భాగాలు, అధర్వణ వేదానికి 50 భాగాలుగా విడదీసి వ్యాఖ్యానాలు-వివరణలు యిచ్చారు. ఇవే ఉపనిషత్తులుగా ప్రచారం పొందాయి. ఈ వేదవాఙ్మయంలో ఆధ్యాత్మిక - రాజకీయ - జనజీవన - సంగీత - వైద్య - సూక్త - ఆచారవ్యవహార - మొదలగు అన్ని విషయాలు ప్రస్తావించబడ్డాయి.

వేదాలలో లేనిదంటూ ఏవిషయమూ లేదని వేదకోవిదులు పలుమార్లు చెప్పారు. ఏ విషయానికి ఆవిషయం వేరుచేసినపుడు, వేదాంత దార్శనికులు దైవభావానికి ఉపయోగపడే

ఉపనిషత్తులు 108 వేరుచేసి వేదాంత పరిశోధనలు చేశారు. సృష్టి – స్థితి – లయములు ఎందుకు జరుగుతున్నాయి ? దీనికి మూలమైన కారణము ఒకటివుండితీరాలి ! జీవధారి అయిన ఈ మానవుడు తెలుసుకోవలసినదేమిటి? చరాచర జీవకోటికి అధిష్ఠాన ప్రభువు ఎవరు? జననమేమిటి? మరణమేమిటి? జన్మ సాఫల్యమేది? అనే ప్రకృతీ పురుషులకు సంబంధించిన ఆధ్యాత్మిక విషయాలు పరిశోధించడానికి ఈ ఉపనిషత్తుల మీదనే ఆధారపడ్డారు. వారి పరిశోధనా ఫలితాలు, అనుభవాలు కలసి శ్రుతులుగాను – స్మృతులుగానూ వెలువడుతూ ఉపనిషత్తులను సమర్థించాయి.

ఆధ్యాత్మిక భావానికి ఆణిముత్యాలైన ఉపనిషత్తులు అటుపిమ్మట వచ్చిన హైందవ మతోద్ధారకులు నిశితంగా పరిశోధించి 33 ఉపనిషత్తులలో మాత్రమే దైవభావాన్ని కూలంకశంగా చర్చించారని, మిగతా వాటిని ప్రక్కన పెట్టారు. ఇందులో అద్వైతమత సిద్ధాంత ప్రయోక్త అయిన శంకరాచార్యులు 12 ఉపనిషత్తులకు భాష్యం వ్రాశారు. అవి : 1. ఈశావాస్యోపనిషత్, 2. కేనోపనిషత్, 3. మాండుక్యోపనిషత్, 4. కఠ ఉపనిషత్, 5. ప్రశ్నోపనిషత్, 6. ముండకోపనిషత్, 7. తైత్తిరీయోపనిషత్, 8. ఐతరేయోపనిషత్, 9. చాందోగ్యోపనిషత్, 10. బృహదారణ్యకోపనిషత్, 11. శ్వేతాశ్వతరోపనిషత్, 12. కౌషీతకీ ఉపనిషత్.

ఈ విధంగా వేదర్షులు, వేదద్రష్టలు, వేదదార్శనికులు, వేదాంత నిష్ణాతలు చేసిన నిశిత పరిశోధనలే మనకీనాడు దైవభక్తి–దైవధ్యానం–దైవపరిశోధనలకు పురిగొల్పింది. మహర్షులు – మునీశ్వరులు కూడా హైందవ సంప్రదాయానికి చేయూతనిచ్చే భావసంపుటిని ప్రకటించారు.

**1. గౌతమముని** : న్యాయదర్శనం వ్రాశారు. ఇందులో న్యాయము–తర్కము ఉంది.

**2. కణాద మహర్షి** : వైశేషిక దర్శనం వ్రాశారు. ఇందులో తర్కముతోపాటు తత్త్వ–భావము కూడా చర్చించారు.

**3. కపిల మహర్షి** : సాంఖ్యదర్శనం వ్రాశారు. ఇందులో సృష్టి గురించి పూర్తి వివరణ ఇచ్చారు.

**4. పతంజలి మహర్షి**: యోగదర్శనం వ్రాశారు. ఇందులో యోగసాధన, ఆత్మదర్శనం వివరించారు.

**5. జైమిని మహర్షి** : పూర్వమీమాంస వ్రాశారు. ఇందులో వేదకర్మకాండ గురించి చర్చించారు.

**6. వ్యాస మహర్షి** : ఉత్తర మీమాంస వ్రాశారు. ఇందులో బ్రహ్మము గురించి ఉపనిషత్తుల ప్రమాణం చూపించారు. దీనికే "బ్రహ్మ సూత్ర"మని అంటారు.

(ఈ ఆరింటిని **"షడ్దర్శనాలు"** అని పిలుస్తారు. ఇవి హైందవులకు జీవనాళాలు)

ఇదంతా పురాణకాలం నుండి వస్తున్న చరిత్ర. ఇంత విలువైన వాఙ్మయం, ఎందరో మతవిద్వేషకారుల శిలాహృదయాలకు తట్టుకోలేక, కొంత క్షీణించిపోగా, కొంత హైందవ మతోద్ధారకుల వద్ద భద్రంగా నిలద్రొక్కుకుంది. మరికొంత భాగం పండిత ప్రకాండులచేత సంస్కరించబడింది. కాలమాన పరిస్థితులను ఎవరూ అడ్డుకోలేరు కదా ! మానవమనుగడ కాలంతో ముడిపడివుంది. మానవ లిఖితమైన సాహిత్యం కూడా కాలంతో పాటే పయనిస్తుంది. ఏనాటిదో అయిన ఈ వేదవాఙ్మయానికి ఎన్నిబల్లెపుపోట్లు-ఎన్ని ఫిరంగితూట్లు పడ్డాయో ఎవరమూ చెప్పలేము. అయినా వేదమాత దివ్యకళాకాంతులు విరజిమ్ముతునే వుంది. వేదాభిమానుల పునీతహస్తాలతో పూర్వపువైభవాన్ని పుంజుకుంటూనేవుంది. ఈనాడు మనకు అందుబాటులోవున్న వేదవాఙ్మయమే యిందుకు తార్కాణం.

క్షీణిస్తున్న హైందవ సంప్రదాయానికి జీవం పోసినవారు ముమ్మతాచార్యులు. అందు మొదటగా వచ్చిన శంకరాచార్యులు "అద్వైత"భావాన్ని ఉద్ధరించి, బ్రహ్మసూత్రాలకు, ఉపనిషత్తులకు, భగవద్గీతకు భాష్యం వ్రాసి కొత్తపుంతలు త్రొక్కారు. ఆతరువాత రామానుజాచార్యులు వచ్చి శ్రీభాష్యం – సుధాభాష్యం వ్రాసి "విశిష్టాద్వైత" మతము స్థాపించారు. మరల మధ్వాచార్యులు వచ్చి "ద్వైతమతము" స్థాపించారు. ఈవిధంగా మతస్థాపకులు మూడు కోణాల్లో వేదాంతాన్ని చర్చిస్తూ జీవేశ్వరుల గురించి భిన్నభావాలు చెప్పారు. అయితే ఈ ముగ్గురు కూడా వేదవాఙ్మయము మీదనే ఆధారపడ్డారు. ఉపనిషత్తులే ఆధారంగా తీసుకున్నారు. వారి వారి అనుభవాలకు అనుకూలంగా మలచుకొన్నారు. వారి మతానికి పనికి వచ్చు మంత్రాలు, శ్లోకాలు, సూక్తులు తీసుకొని అడ్డులేకుండా బోధించుకొని వచ్చారు. ఇది కూడా కాలమాన పరిస్థితే అని చెప్పాలి.

ఇక, మనవిషయాని కొద్దాం. ఈ ముమ్మతాచార్యులు జీవేశ్వరులను విడగొట్టి – మళ్ళీ కలిపారు. కలసివున్నది మళ్ళీ విడగొట్టారు. వాటికి వేర్వేరు పేర్లు పెట్టారు. అదంతా ఒక్కముక్కలో చెప్పాలంటే "బ్రహ్మసత్యం – జగన్మిథ్య" అనే సూత్రాన్ని అందరూ అంగీకరించారు. జగత్తు మిథ్య అని నిరూపిస్తూ బ్రహ్మము దగ్గరే భేదిస్తున్నారు. అధిష్ఠాన ప్రభువు యొక్క నిజనిర్ధారణ మాత్రం విభిన్నదృక్పథాలైంది. వీరియొక్క చర్చలకూ – వాదనలకూ ఉపనిషత్తులు – బ్రహ్మసూత్రాలు – షడ్దర్శనాలే ఆధారంగా తీసుకున్నారు.

"బ్రహ్మము" అనే పదమైతే భాషలో ఉంది కాని, ఆ బ్రహ్మము అనేందుకు ఏది సరిపోతుందో, బ్రహ్మము యొక్క నిజస్థితి ఏమిటో సూటిగా చెప్పలేక పోయారు. సర్వజగత్తుకు మూలాధారమైనది, సర్వజీవ చరాచరములకు చైతన్యమాత్రుడై ఆడించి, పాడించి, అధిష్ఠానముగా నిలబడిన పరమాత్ముడే బ్రహ్మమని చెప్పారు. అందునుండే జీవకోటులు ఉద్భవించి, అందులోనే నశిస్తున్నవనీ, శుద్ధచైతన్యము మాత్రం బ్రహ్మమై – స్వచ్ఛంగా తనకు తానై వుందని నిరూపించారు. అందుకు అనుకూలంగా చెప్పిన ఉపనిషత్తులు మాత్రమే పరిగణలోనికి తీసుకొని, మిగతావాటిని త్రోసిపుచ్చారు.

భాగవత కృష్ణదేశికేంద్రులు చెప్పినట్లుగా "నాబుద్ధికి సరిపడ్డది నీబుద్ధేగాని.... " అన్నట్లుగా ఎవరికి అనుకూలమైనవి వారు స్వీకరించి, మిగతా వాటిని త్రోసిపుచ్చటం సహజమే కదా !

ఆ విధంగా త్రోసిపుచ్చబడినదే ఈ అనంతోపనిషత్. ఇందులో బట్టబయలే బ్రహ్మమని నిజనిర్ధారణ చేయబడినందున పరమాత్మను బలపరచే వారికి పనికిరాకుండా పోయింది. అనంతోపనిషత్తులో మొదటి శ్లోకం చదివితే చాలు - బ్రహ్మమని దేనికి చెప్పాలో అనేది తేటతెల్లమైపోతుంది. చదువుతూ లోతుకు వెళ్ళగలిగిన పాఠకునికి ఇక చెప్పవలసిన పనిలేదు. అనంతోపనిషత్ అచలగురు మార్గానికి ఎంత ఉపకరిస్తుందో మీరే గ్రహించగలరు !

ఇంకొక మాట ! ముందుగా నేనుచెప్పినట్లుగా ఉపనిషత్తులు ఎవరిభావానికి వారు అనుకూలంగా మార్చుకున్నందుకు - సనాతనాచల పరిపూర్ణ సిద్ధాంత నిర్ధారణోద్ధారకులైన అచలగురు సంప్రదాయకులం - మనభావానికి అనుకూలంగా పదభావము త్రిప్పుకొనుటలో తప్పులేదని నాభావము ! అందుకే మనపెద్దలు ఈ ఉపనిషత్ని పూజ్యభావముతో చూసి - పూనికతో తాత్పర్యాలు వ్రాసి మనకు ఇచ్చారు. వారందరికీ వందనాలు అర్పించుకోవాలి.

తుదిమాటగా - ఒకమాట : ఈ అనంతోపనిషత్‌లో బట్టబయలు కంటే ఇతరం ఏమీలేదనే దృఢవాక్యం కోసం చెప్పినదే పలుమార్లు చెప్పబడింది. దీనిని పునరుక్తి దోషంగా తీసుకోకుండా దృఢతరం కోసం చెప్పిందని గ్రహించాలి. ఒకటికి పదిమార్లు చెప్పితేనే ఏదైనా దృఢంగా నాటుకొంటుంది. అందుకే ఈ ఉపనిషత్తులో అనేక ఉదాహరణలు - ఉపమానాలు యివ్వబడ్డాయి. పాఠకులు ఇందలి సారాంశము గ్రోలి, బ్రహ్మమనేది ఏదో నిజనిర్ధారణ చేయాలని కోరుతున్నాను.

**గురుస్మరణాభివందనాలతో**

భక్తసోదరుడు,

**క్షరాక్షర విలక్షణ చక్రపాణి**

# అనంతోపనిషత్

అతఃశ్శివ ఏవసనాతనం బ్రహ్మాభగవానచల ఏవసత్యం
నిరంజనం నిర్వికల్పాతీతం నీరంధ్రంచ పరాత్పరం బాహ్యం
అన్యజ్ఞానం నాస్తి జన్మప్రవృద్ధినాస్తి జ్ఞప్తి స్సదానాస్తి సత్యం
భక్తిజ్ఞానేకర్మ శక్తీచ రహితం సర్వవ్యాప్తేన సదాశివం
బ్రహ్మాండం వ్యాపితం బాహ్యం బాహ్యం సర్వత్రవ్యాప్తం
అంతర్బహిశ్చ తద్బాహ్య మన్యం నాస్తీతి నిశ్చయమ్
ఇతి నిశ్చత్యయో విద్వాన్ అచల ఏవ నసంశయః
సద్రూపం నాస్తి సర్వత్ర చిద్రూపం నాస్తి స్సర్వదా
ఆనందరూపం నాస్తి అచలం చాస్తి స్సర్వదా
సర్వానంద విహీనశ్చ అచలోయం స్సనాతనః
ఆనందరహిత మచలం కర్తృకార్య వివర్జితం
సత్యా సత్య విహీనంచ విద్యావిద్య వివర్జితం
ద్వైతాద్వైత విహీనంచ ధర్మాధర్మ వివర్జితం
బంధా బంధాది విరహితం అమృతం చాస్తి స్సర్వదా
సూక్ష్మా త్సూక్ష్మతరం నాస్తి మహతో న్మహిత వర్జితం
అవేద్య మసంగ మబాధ్య సుబోధ్య మలక్ష్య మకర్మం
అప్రమేయ మద్వయం నిష్క్రియం పరమాచలం
నిష్కళం నిరాకారం పూర్ణం నిరవద్యం నిరామయమ్
నిర్దేశరహితం నిత్యసత్యం బాహ్యబ్రహ్మేతి నిశ్చితమ్
మాయాతీతం పరం భవేద్యత్ తత్పరం పరమశ్శివమ్
సర్వపరిపూర్ణం సత్యం బ్రహ్మ శివాదన్యం నకించన.

## అయం వ్యర్థ బాహ్యకోఽపి నభవతి

నిరాభాసం నిరాధారం స్వప్రకాశ వివర్జితం
భ్రాంతిజ్ఞానం పరిత్యజ్య సర్వం నాస్తీతి నిశ్చితం
ద్రష్టాదృక్ జగత్సర్వం సంభవం నాస్తీతి నిశ్చితం
మర్కట శృంగవద్భాతి సత్యం సత్యం నసంశయః
మాయాకార్యాదికం నాస్తి భయ భ్రమ సదానహి
బ్రహ్మాస్స్పృహ భ్రమోనాస్తి వంధ్యాశూను రివాపిచ

మరుమరీచిక జలే కుంభే పూర్ణమేవా జగద్భవేత్
క్షీరపానేన సర్పస్య విషం నశ్యే జ్జగద్భవేత్
తమః ప్రకాశమానేన భాసతే త్యస్థితే జగత్
హిమం సూర్య కరేచాస్తి జగత్సత్యం భవిష్యతి
మహిషే గోరూప వద్భాతి జగత్సత్యం భవేత్
అగ్ని స్పర్శా జ్జలపిండం భవేత్సత్యం భవిష్యతి
పర్వతేపి భవేత్పుత్రం జగత్సత్యం భవతి
ఖర శృంగేణ మహిషో మృతశ్చే జ్జగత స్థితిః
ద్రష్ట ప్రపంచ మిత్యుక్తం మూఢ ఏవ నసంశయః
శుక్తౌరజిత వద్భాతి యథా రజ్జౌహి సర్పవత్
తథా భాసతి సర్వత్ర సర్వం శశి విషాణవత్
దృశ్యం దృక్ ద్రష్టా సదా త్యక్తా తద్భాసనాసహ
తదేవ నాస్తి చాప్యాత్మా దేహప్రాణాది సంజ్ఞకమ్
నాస్తి సర్వదృశ్యం సత్యం బాహ్యాబ్రహ్మేతి నిశ్చయం
జ్ఞాన మానందకం నాస్తి ఇత్యుక్తం మూఢమానవై
భ్రాంతిమూల మిదం జ్ఞానం జ్ఞానం భ్రాంతిస్తు నిశ్చయం
జ్ఞానత్వంజాయ తానంద మానందం భ్రాంతి లక్షణమ్
సత్యం జ్ఞాన మనంతంచ మాయాగుణ మితిశృణు
జ్ఞాన మానందగం నాస్తి ఇతి వేదాంత నిశ్చయమ్
సముద్రే భంగఫేనాది బుద్బుదానిచ సర్వతః
యథానశ్యం యథాజాతం తథా సర్వం చరాచరం
బాహ్యా మధ్యేచ జాతంతు బాహ్యా మధ్యేచ నశ్యతి
సముద్రే మత్స్య కూర్మాద్యా యథా చరంతి జంతువః
తథా చరతి బాహ్యాస్య మధ్యే సర్వ చరాచరం
బాహ్యం సర్వం గతనిత్యం అచలం చాస్యతేస్సదా
అంతః పూర్ణో బహిః పూర్ణః పూర్ణకుంభ ఇవార్ణవే
అంతర్బహిశ్చ తద్వ్యాప్తం శివం సర్వగతం శృణు
తస్యాపి కారణం నాస్తి సత్యం సత్యం పునః పునః

బాహ్యామభ్యంతరం నాస్తి సర్వం బాహ్యేతి నిశ్చయం
నస్నానం నచధర్మంచ నచకర్మం నవర్తనం
బ్రహ్మావిష్ణ్వాది దేవేశ వందితం పరమశ్శివం
దేహ బాహస్య మధ్యస్య అంతరం వ్యాపితం శివం
నిర్గుణాంతం నిశ్చలం బాహ్యం సర్వకాలేషు సంస్థితమ్
జాగ్రత్స్వప్న సుషుప్త్యాది అవస్థాపంచకం నహి
షడుర్మి రహితోదేవ షడంగైర్వర్జితం శ్శివం
సర్వకాలే సదావ్యాప్తం సర్వదేశేషు వ్యాపితం
నిష్కామం నిర్మలం శుద్ధం అచలం శబ్దవర్జితం
తేజోంధకార రాహిత్యం బాహ్యాబ్రహ్మ నసంశయః
సచ్చిదానంద రూపత్వం మాయా ఇత్యభి ధీయతె
జాతంనాస్తి మృతంనాస్తి నాస్తిజ్ఞానం కదాచన
ప్రపంచం నాస్తి సర్వత్ర నాస్తి తత్కారణం సదా
పునః పునః ప్రవక్ష్యామి సాక్షీర్నాస్తీతి నిశ్చయం
బాహ్యాబ్రహ్మేతి నిశ్చత్వ ఇతివేదాంత డిండిమః
బహుదా తర్కవాదేన కిం ఫలం కిం గమిష్యతి
అజ్ఞాన నరకం సిద్ధం అన్యమార్గనువర్జితం
శ్రవణ మనన నిధి ధ్యాస సమాధి భ్రాంతి లక్షణం
బ్రహ్మ విశ్వ ద్వయం మిథ్యా ఇతి నిశ్చయమే నహి
శిష్యోన్నాస్తి గురుర్నాస్తి నాస్తి జ్ఞప్తి కదాచన
ఏతద్వాక్యో విబోధయాం గురువాక్యేన లభ్యతే
ఏతచ్ఛ్రవణ మాత్రేణ విద్యావిద్యాచ నశ్యతి
బ్రహ్మచారీ గృహస్థోవా వానప్రస్థో యతిస్తదా
తేషాం నవిద్యతే జన్మ ఇతి వేదాంత ఝర్ఘరం
ఏ మానవా పఠిష్యంతి బాహ్యారూపా భవంతివా
నిరాకాశం పరం బాహ్యా మచలం పరిశిష్యతే
అస్మిన్నర్థే నసందేహో సత్యం సత్యం పునః పునః

ఇతి శ్రీ అనంతోపనిషత్సమాప్తా

**శాంతి శ్శాంతింభవతిః**

# శ్రీగురు పరంపర ధ్యానము

శ్లో॥ గురుబ్రహ్మా గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥

శ్లో॥ నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా సాంప్రదాయ
కర్తృభ్యో వంశర్షిభ్యో మహద్భ్యో నమోగురుభ్యః ॥

శ్లో॥ సర్వోప ప్లవరహిత ప్రజ్ఞాన ఘన ప్రత్యగర్థో
బ్రహ్మై వాహ మస్మి అహం పదార్థ రహితః ॥

శ్లో॥ శ్రీ బాహ్య బ్రహ్మాచల పరంపరం ఆదిదేశిక శ్శంకరం
హరేః చతుర్ముఖం వశిష్ఠర్షేః జనకో శుకం వందేహం ॥

శ్లో॥ నిత్యాశరీర మహాపురుషం సాందీప కృష్ణో ద్భవం
బ్రహ్మానందం రామానంద మహామతే ప్రణమామ్యహం ॥

శ్లో॥ శ్రీవ్యర్థ బాహ్యబ్రహ్మ సేవితం కఫీరాఖ్యో వేమనార్యం
శ్రీధరాచార్యః శివరామదీక్షిత దేశికేంద్రం భజేహం ॥

శో॥ శ్రీ బాహ్యగుహ్య జగ్రాహం అప్పబ్రహ్మం సీతారామం
భాగవత కృష్ణప్రభుం సాధూరాం గురుం నమామ్యహం ॥

శ్లో॥ శ్రీ పరిపూర్ణ బోధోపదేశికం రాజయాఖ్య చిన్నయార్యం
భీంపల్లి వంశాబ్ది చంద్రం గడ్డెయదేశికం భజేహం ॥

శ్లో॥ శ్రీ బాహ్యగుహ్య బోధోత్తమం గడ్డెయార్యస్య శిష్యం
పూర్ణబోధాచార్య మోసాపోతయ సద్గురుం వందేహం ॥

శ్లో॥ శ్రీ పరమోద్గుహ్య భావబోధకః పోతయదేశికేంద్రస్య
సహధర్మచారిణి పోలమమలాంబ సద్గురుం ప్రణమామ్యహం ॥

శ్లో॥ శ్రీ పూర్ణబోబోధాచార్య పోతయ దేశికేంద్రస్య పుత్రవరం
మోసా వాసుదేవాఖ్యో నిర్గుణాతీతస్వామినే నమః ॥

శ్లో॥ శ్రీ పరిపూర్ణభావ విచక్షణః పోలమమలాంబ పదపంకజం
క్షరాక్షర విలక్షణ శ్రీ మోసా చక్రపాణాచార్య వందేహం ॥

శ్లో॥ ఆదిగురౌ శంకరారంభం శివరామాఖ్య మధ్యమం
అస్మద్గురో పర్యంతం వందేహం గురుపరంపరం ॥

# అనంతోపనిషత్

**శ్లో॥ అత శ్శివ ఏవ సనాతనం బ్రహ్మ భగవాన్నచల ఏవ సత్యం**
**నిరంజనం నిర్వికల్పాతీతం నీరంధ్రంచ పరాత్పరం బాహ్యం ॥**

**అర్థము** : అతః = అదియే (ఏదైతే అగునో అదియే) ఏవం = ఈవిధముగా, శివ = పరిపూర్ణమైన పరబ్రహ్మము. సనాతనం = ఇప్పుడు, అప్పుడు అని కాల నిర్ణయంతో నిర్ధారణ చేయలేని నాటి నుండి ఉన్నది. బ్రహ్మ=తనకు సాటియైనది వేరొకటి లేనటువంటి పరబ్రహ్మము. భగవాన్ = భవము అనగా పుట్టుట, భగవాన్ అనగా పుట్టుక లేనివాడన వచ్చును. అచల = చలనము లేనటువంటిది అనగా స్థిరముగావున్నది. నిరంజనం = రంజిల్లు స్వభావము లేనిది. నిర్వికల్పం = సంకల్పం, వికల్పములు లేనిది. నీరంధ్రం = రంధ్రముకూడా లేనిది, పరాత్పరం = బ్రహ్మము.

**తాత్పర్యము** : ఏదైతే కాలనిర్ణయమే లేని నాటినుండి ఉన్నదో, తనకు సాటియైనది కానీ, తనకు మించినది కానీ వేరొకటి లేని ఆధిక్యత పొందియున్నదో, ఇంకొక దానిచేత రంజింపబడక, సంకల్ప వికల్పములు లేక, సూదిమొన మోపుటకు కూడా సందులేక, సర్వసంపూర్ణమై సర్వత్రా నిండియున్నదో, అదియే చావు పుట్టుకలు లేని సత్యమైన పరబ్రహ్మము.

**భావార్థము** : అచల పరిపూర్ణ పరబ్రహ్మ మని చెప్పబడుతున్న యీ ఏమియు లేని, ఏమియు కాని ఉత్త బట్ట బయలు సనాతనము అంటే – ఇప్పటిది, అప్పటిది, ఇన్నేండ్లు, ఇంతకాలము అనే కాల నిర్ణయమే చేయలేని నాటి నుండి ఉన్నదే సనాతనమని చెప్పబడుతుంది. ఈ పరిపూర్ణ పరబ్రహ్మము కాలాకాలములకు అతీతమైనది. ఒకప్పుడు వుండి, ఇంకొకప్పుడు లేనిది కాదు. సృష్టికి కానీ, స్థితి గతులకు కానీ, తుదకు మహా ప్రళయమైన లయమునకు కానీ చెందకుండా ఉన్నదే సనాతనమైన పరబ్రహ్మము. అది పుట్టలేదు. పుట్టుక లేనివానికే భగవంతుడని చెప్పవచ్చును. పుట్టుక లేనివానికి చావు ఎక్కడిది? చావు పుట్టుకలు లేనివాడే కదా భగవంతుడు, ఈ బట్టబయలైన పరిపూర్ణ పరబ్రహ్మమునకు చావు పుట్టుకలులేవు, కాన అది భగవంతుడని పిలువవచ్చును. అది సత్యమైనది. ఒకప్పుడు ఉండీ, యింకొకప్పుడు లేనిది సత్యమైనది కాదు. అది అసత్యము, అశాశ్వతము, కావున శాశ్వతముగా ఉన్నదే సత్యమైనదని యిందులో చెప్పబడినది. " సత్యస్సనాతనో బ్రహ్మ" అనే శ్రుతివాక్యాను సారంగా సత్యమైనది – సనాతనముగా ఉన్నది మాత్రమే బ్రహ్మమని చెప్పవలెను, కాని అన్య పదార్థమును బ్రహ్మమనుటకు చెల్లదు.

మధ్యలో వచ్చిన దానిని కాని, మధ్యలో పుట్టిన దానిని కానీ బ్రహ్మమనుటకు

తగదు. పుట్టినది అని ఎప్పుడైతే చెప్పామో, దాని ఆయుఃప్రమాణము నిర్ణయించి నట్లయినది. అది గిట్టక మానదు. ఇటువంటి చావుపుట్టుకలు కలిగియున్నది శాశ్వతమని చెప్పలేము, పరిపూర్ణ పరబ్రహ్మమైన బట్టబయలుకు చావు పుట్టుకలు లేవు. అది శాశ్వతమైనది.

అది నిరంజనమైనది. అనగా దేనిచేత కూడా రంజింప బడదు. సూర్యుని చేత చంద్రుడు రంజింపబడు తున్నాడు. చంద్రుని వలన వెన్నెల రంజిల్లుతుంది. ఈ విధంగా ఒకదాని ప్రభావము వలన యింకొకటి రంజిల్లి, వాటి సహజత్వం కోల్పోతుంది. కోరికలు భ్రమవలన ప్రభావితమౌతున్నాయి. భ్రమ అనేది భ్రాంతి అనే గుణమునకు లోబడి వుంది. జీవుడు చైతన్యము వలన రంజిల్లుతున్నాడు చైతన్యము ఆత్మ అధీనములో వుంది. ఈ ఆత్మ – పరమాత్మకు పాత్రుడైవున్నాడు. ఈ విధముగా ఏది తీసుకున్నప్పటికీ, ఒకటి మరొక దానిచే రజిల్లేవేకాని, సహజత్వంలో దృఢత్వం కలిగి నిరంజనంగా ఉన్నది ఏదీ లేదు. ఈ బట్టబయలే రంజిల్లక – నిరంజనమై వున్నది.

ఇంకను ఈ శ్లోకములో బ్రహ్మమునకు "నిర్వికల్పాతీతము" అని చెప్పారు. ఎటువంటి సంకల్పములు లేకుండా, సంకల్ప–వికల్పములకు మాలాధారమైన మానసిక ప్రవృత్తిని అరికట్టి, సత్తు–చిత్తులను ఏకం చేసి, అనుసంధాన ఆత్మానుభూతితో తదాత్మ్యము పొంది, అనంతానందముపొందుతున్నామనే నిర్వికల్పనిజసమాధులు కూడా ఈ పరబ్రహ్మమును దర్శించలవు. తనలో ఉత్పన్నమైన సంకల్పములు తనలో రహితమైనప్పటికీ, "తాను" మిగిలి పోతున్నందుకు నిర్వికల్ప యోగములు కూడా పరబ్రహ్మమైన బట్టబయలుకు సాటిరావు.

సంకల్పము మానసిక ప్రవృత్తి ! వికల్పము నివృత్తి. సంకల్పము జ్ఞానమైనపుడు, వికల్పము అజ్ఞాన మౌతుంది. ఈ జ్ఞానాజ్ఞానముల వల్లనే సంకల్ప విక్పములు జరుగుతున్నాయి. మనలో సంకల్పము కలగడానికి "జ్ఞానము" తోడ్పడుతుంది. సంకల్పము చేసిన తరువాత ఆ సంకల్పాని కొక రూపకల్పన చేయడమే "జ్ఞేయము" అవుతుంది. ఈ జ్ఞానాజ్ఞేయములు మనస్సు వలన పరిపుష్టిజెంది "మనోఫలకం" పై దృశ్యముగా మారి "జగత్తు" అయింది. ఈ జగత్తుని చూస్తున్నది నీవే ! జగత్తును కల్పించినది కూడా నీవే ! అందువలన నీవే జగత్తు అని జగత్తే నీవు అని, సంకల్ప వికల్పములు లేని నిర్వికల్ప నిజసమాధి యోగములు కూడా బ్రహ్మమని చెప్పుటకు చెల్లదు. అందువలన పరిపూర్ణ పరబ్రహ్మము " నిర్వికల్పాతీతము" అయింది.

అటువంటి బ్రహ్మము సూదిమొన మోపుటకు కూడా సందులేక సర్వసంపూర్ణమై నిండి వున్నది. రంధ్రము అనగా కన్నము లేక ఖాళీ స్థలము అని చెప్పవచ్చును. నీరంధ్రము అనగా రంధ్రము లేనటువంటిది అని అర్థము. ఉదాహరణగా జలము

ఏకంగా కనబడినప్పటికీ, అది సూక్ష్మాతి సూక్ష్మమైన నీటికణముల సముదాయమే కాని ఏకం కాదు. పృథివినిచూస్తే అది యిసుక రేణువుల కలయిక అవుతుంది. గాలి-వాయుతరంగముల సమ్మేళనమే కాని, ఏకవస్తువు కాదు. ఈ విధముగా ఏది పరిశీలించినా, అది అనేకమైనది కలసి ఏకమైనట్టుగానో, లేక ఏకముగా వుండి అనేక రూపాంతరాలు పొందినట్లుగానో స్పష్టమౌతుంది. విడిపోయి కలసినవి కానీ, కలసి వుండి విడిపోయినవికాని పరిశీలిస్తే ఒకటి కింకొకటి మధ్య సూక్ష్మాతి సూక్ష్మమైన సంధులు వుంటాయే కాని ఏకం కాజాలవు. అటువంటి సంధి ఏమాత్రం లేక ఒకేరీతిగా, ఒకే మాదిరిగా అంతటా నిండివున్న ఈ ఉత్త బట్టబయలు, ఒకదానితో కలియదు, ఇంకొక దాని వలన వీడిపోదు. ఖండా ఖండములు లేని అఖండమైన ఈ పరబ్రహ్మము, రంధ్రములు లేని నీ రంధ్రమని చెప్పబడినది.

పరాత్-పరం అనగా దానికి అన్యమైనది వేరొకటి లేదని భావం, ఇహమునకు అన్యమైనది పరమున్నది. స్వకీయానికి భిన్నమైనది, పరాధీనమున్నది. ఒరులకు పరులున్నారు. ఈ విధంగా ఒకదానికి అన్యముగా యింకొకటి ఉండనేవుంటుంది. కాని పరమునకు పరమైన వస్తువు యింకొకటి లేదు. అందుకే దానికి "పరబ్రహ్మము" అని సర్వజ్ఞులు అన్నారు. "పరము" అనే పదమునకు స్వచ్ఛమైనది - శ్రేష్ఠమైనది అనికూడా చెప్పవచ్చును. పంచాత్మలైన జీవాత్మ-భూతాత్మ- ప్రత్యగాత్మ-పరమాత్మ- కేవలాత్మలలో పరమాత్మ స్వచ్ఛమైనది కాబట్టి అటువంటి ఆత్మకు "పరమాత్మ" అన్నారు. త్వంపదం-తత్పదం-అసిపదం- పరంపదం-అనేవాటిలో చివర పదము (మార్గము-త్రోవ) అయిన దానిని ఉత్కృష్టముగా భావించి "పరం పదం" అని పేరుపెట్టారు. అందువలన పరం అనే దానిని శ్రేష్ఠమైనదిగా చెప్పవచ్చును. ఇక పరమునకు పరమైనది బహు శ్రేష్ఠమైనదిగా భావించాలి.

ఇక ఈ శ్లోకములో "శివ" అను పదమునకు అనంతమైన అర్థమున్నది. "శ్రీ" అను శుభధాతువు నుండి "శివ" అను పదము ఉద్భవించింది. పురాణకాలములో శంకరునకు శివుడు అనే పదము వాడియున్నందున శివ అనగా శంకరుడు అని వాడుకలోనికి వచ్చింది. శైవులకు శివుడు సర్వాధిష్ఠాన ప్రభువు కాబట్టి అటువంటి ఉచ్ఛస్థితికోసం శివ శబ్దము కూడా శంకరునికి తగిలించారు. వేదవాఙ్మయంలో మాత్రం అనేక సందర్భాలలో ఉత్కృష్టమైన పరబహ్మము ఏది అని నిర్ధారణ చేశారో, దానినే "శివ" అని వాడినట్లు కనబడుతుంది. అందుకు ప్రమాణంగా ఈ అనంతోపనిషత్తులోని యీ ప్రథమ శ్లోకమే తార్కాణం కాగలదు. ఏది సూదిమొన మోపునంతటి సందుకూడా లేకుండా సర్వసంపూర్ణమై నిండియున్నదో, అట్టి దానిని భగవంతుడని, శివము అని చెప్పుటకు చెల్లును. అని నిర్ధారణ చేయబడింది. కావున శివ అనుపదము పరిపూర్ణ పరబ్రహ్మమైన బట్టబయలుకే చెల్లును

**శ్లో॥ అన్య జ్ఞానం నాస్తి, జన్మ ప్రవృద్ధి నాస్తి, జ్ఞప్తిస్సదా నాస్తి సత్యం ।**
**భక్తి జ్ఞానే కర్మ శక్తీచ రహితం సర్వవ్యాప్తేన సదాశివం ॥**

**అర్థము :** అన్యజ్ఞానము=వేరొక దానికోసం తెలుసుకొనుట. నాస్తి=లేదు. జన్మప్రవృద్ధి= పుట్టి పెరుగుట. జ్ఞప్తి=జ్ఞాపకముంచుకొనే శక్తి. సదా=ఎల్లప్పుడు. సత్యం=నిజమైనది, అనగా ఎల్లప్పుడు ఉండునది. కర్మ=పని చేయుట వలన కలుగు ఫలము. రహితం=లేనిది. సర్వవ్యాప్తం=ఎల్లెడల నిండియున్నది. సదాశివం=నిత్యమైయున్న పరిపూర్ణ పరబ్రహ్మము.

**తాత్పర్యము :** నిత్య సత్యమై యున్న పరిపూర్ణ పరబ్రహ్మమునకు అన్యముగా యింకొకటి ఏదో వున్నదని తెలియదు. దానికి పుట్టుట-పెరుగుట-నశించుట అనునవి లేవు. దానికి జ్ఞానము, అజ్ఞానము అనే ద్వయ దోషములుండవు. భక్తికి - జ్ఞానమునకు - కార్యకారణములకు-మహత్తునకు అతీతమైవుండి, సర్వము వ్యాపించియున్న (నిండియున్న) దే బట్టబయలైన పరిపూర్ణ పరబ్రహ్మము.

**భావార్థము :** సర్వము వ్యాపించియున్న యీ బట్టబయలుకు అన్యజ్ఞానము లేదు. ఎరుక మయమైన జగత్తు వున్నట్లు దానికి తెలియదు. బట్టబయలులో ఎరుక లేనేలేదు. అందువలన బట్టబయలుకు ఎరుక విషయం గురించి తెలియవలసిన అవసరములేదు. సర్వము యీ బట్టబయలైన బ్రహ్మమే నిండియున్నపుడు అందులో వేరొక పదార్థము వుండగలదా ? అది ఉన్నదనుటకు యిక చోటుయెక్కడుంది ? సంకల్ప మాత్రమున జనించిన జగత్తు, సంకల్పరహితమైనపుడు లేకుండా అయిపోతుంది. ఆవిధముగా జనించి-వృద్ధిపొంది-నశించినది బ్రహ్మము కాదు. అందుచేత బ్రహ్మమునకు పుట్టుగిట్టులు లేవు. ఎరుక పుట్టగలదు, వృద్ధిపొంది నశించగలదు. తిరిగి జన్మానికి హేతువు కాగలదు. అంతే కాని తనకు తానై స్వతస్సిద్ధంగా వున్న బ్రహ్మమునకు జన్మ ప్రవృద్ధులు ఎలా వుంటాయి? ఉండనే వుండవు.

ఈ బ్రహ్మమునకే "జ్ఞప్తి స్సదానాస్తి" అని చెప్పారు. దీని వివరణ కూడా తెలుసుకుందాం. జ్ఞానము అనే శుద్ధచైతన్య లక్షణము వుంటేనే "జ్ఞాపకము" అనే స్ఫురణ ఉంటుంది. జ్ఞానమే ఈ బ్రహ్మమందు లేనప్పుడు జ్ఞప్తి ఉండనే వుండదు. ఏదైతే సర్వము గుర్తిస్తున్నదో, నీవు-నేను-ఈ జగత్తు- అనే ద్రష్ట-దృక్కు-దృశ్యములను సంధానము చేసి సంగ్రహిస్తున్నదో అదే జ్ఞానమనబడుతుంది. దాని క్రియాశీలక శక్తిని "జ్ఞాత" అని చెప్పవచ్చును. అనగా ఈ జ్ఞాత-జ్ఞానమనే శుద్ధచైతన్యము వలన దృశ్యమును సేకరించింది. ఆ దృశ్యమనే చిత్తరువును తనలో ప్రోది పరచుకున్నందున అది జ్ఞేయమై సదా జ్ఞప్తిలో ఉండిపోతుంది. అటువంటి జ్ఞప్తి ఉన్నంతవరకు యీ సర్వ భూతమయమైన జగత్తు అంతా నిలకడగా మనలో నిండిపోయి వుంటుంది. అదే ఎరుక మయము.

ఎరుక వలన కల్పించబడినదే జ్ఞేయము. పరిపూర్ణ పరబ్రహ్మములో ఈ ఎరుక ప్రభావము లేనందున అందులో ఏ మాత్రము జ్ఞప్తి ఉండుటకు అవకాశములేదు. జ్ఞానము కానీ, జ్ఞేయముకానీ, తుదకు జ్ఞప్తికానీ లేనిదే అచల పరిపూర్ణ పరబ్రహ్మమై వున్నది.

భక్తికి అందనిది, జ్ఞానమునకు చెందనిది, కర్తృత్వ-భోక్తృత్వమనే కర్మ ప్రక్రియ లేనిది, తుదకు శక్తిత్రయమునకు కూడా లొంగనిది, దేనిచేత కూడా ప్రభావితము కానిది అయిన ఆ పరిపూర్ణ పరబ్రహ్మమైన బట్టబయలు సర్వము వ్యాపించి వున్నందున, అదే "శివ"మై-బ్రహ్మమై-అచలగురు భక్తులకు ఆరాధ్యమై-అనంతమై వున్నది అని దీనిభావము.

భక్తి వలన కాని, జ్ఞానము వలన కాని, ఈ బ్రహ్మభావము పొందలేనపుడు, ఇక దేనివలన బ్రహ్మము గురించి తెలుసుకో గలము? అనే సందేహము కలగవచ్చును. భక్తి-జ్ఞాములు అనేవి బ్రహ్మజ్ఞానము పొందదానికి ప్రథమ సోపానములు. తనకంటే ఉన్నతమైనది, అన్యమైనది, అతీతమైనది, వేరొకటి ఉన్నదనే పూజ్యభావములో "భక్తి" ఉద్భవిస్తుంది. భక్తివలన సత్సంకల్పము, నిర్మలత్వము, ఏకాగ్రత్త, చిత్తశుద్ధి-ఏర్పడి మనోధృఢత్వము కలుగుతుంది. అజ్ఞాన తిమిరం నుండి బయటపడి సత్యాన్వేషణకు పురిగొల్పుతుంది. అశాశ్వతమైన జగత్తుపైని వైరాగ్యము పుట్టిస్తుంది. అనగా చిత్తము పక్వదశకు చేరుకొని, పరబ్రహ్మ మనే శాశ్వత సంపద తెలుసుకొనడానికి ఉత్సుకత కలిగిస్తుంది. అటువంటి సమయంలో అచలగురువులను ఆశ్రయించి, అఖండమైన సద్గురు బోధలో మునిగి పోయిన వారికి బ్రహ్మభావము సులువుగా అవగాహన కాగలదు. కాబట్టి భక్తి ప్రధానమైనదే ! భక్తి అనేది గురుభక్తి గాను, జ్ఞానము అనేది బ్రహ్మజ్ఞానముగాను, తీర్చి దిద్దుకున్నపుడు, లేనిదానిపై వైరాగ్యము కలిగి ఉన్నదానికోసము ఉత్సాహం కలుగుతుంది. అందువలన భక్తి-జ్ఞానములు లేని పరబ్రహ్మము తెలుసుకొనడానికి, ఈ భక్తి-జ్ఞానములు గురు సాన్నిధ్యములో ప్రక్షాళనము చేసుకొని, అవే మెట్లు సహాయంతో అనంతమైన అచలభావమునకు చేరుకోవలెను.

బ్రహ్మములో భక్తి-జ్ఞానములులేవు. కాని, బ్రహ్మభావము పొందగోరువారికి ప్రథమ సోపానములుగా భక్తి-జ్ఞానములు ఉండక తప్పదు. "భక్తి లేని జీవితము బడబాగ్ని కాననము" అన్నట్లుగా భక్తిలేని జీవితములో అగ్ని శిఖలు రేగి నిలువెల్లా దహించినట్లుగా నిత్యము కోపతాపాలతో నిండిపోయి వుంటారు. వారికి శాంతి-సహనము లభించదు. అట్టివారు బ్రహ్మభావము తెలుసుకోదానికి అనర్హులు.

శ్లో॥ బ్రహ్మాండం వ్యాపితం బాహ్యం బాహ్యం సర్వత్ర వ్యాపితం ।
అంతర్బహిశ్చ తద్బాహ్య మన్యం నాస్తీతి నిశ్చయం ।
ఇతి నిశ్చత్వయో విద్వాన్ అచల ఏవ నసంశయః ॥

**అర్థము :** బ్రహ్మాండం=అనంతమైనది. వ్యాపితం=వ్యాపించి వున్నది. అంతర్బహిశ్చ=లోపల వెలుపల కూడా. బాహ్యం=బట్టబయలు. సర్వత్ర=అంతటా నిండియున్నది. తత్=ఆ యొక్క అన్యం=ఇంకొకటి. నాస్తీతి=లేదు. నిశ్చయం=తిరుగులేని నిర్ణయం. ఇతి=ఈ విధముగా. నిశ్చత్వ=దృఢముగా భావించు. విద్వాన్=సర్వము తెలిసినవారు. నసంశయః =సందేహంలేదు.

**తాత్పర్యము :** బట్టబయలైన బ్రహ్మము అండ పిండ బ్రహ్మాండములంతా నిండియున్నది. లోపల-వెలుపల అనే భేదము లేక సర్వత్రా ఆ బ్రహ్మమే నిండియున్నది. అది తప్ప ఇంకొకటి వున్నదనే సంశయము కూడా ఉండకూడదు. ఆ విధముగా బ్రహ్మభావములో ఎవరైతే దృఢపడతారో, వారే సర్వము తెలిసిన బ్రహ్మజ్ఞానులు. వారే అచల పరిపూర్ణ భావజ్ఞులు. ఇందుకు సందియము లేదు.

**భావార్థము :** ఎరుక మయమైన జగత్తుని అండము-పిండము-బ్రహ్మాండము అని మూడు భాగాలుగా విభజించారు. చైతన్యమనే మూలప్రకృతి వలన ఏర్పడి జీవులతోనిండి యున్న ఈ గోళాకృతి ప్రపంచమే "అండము". ఈ దృశ్య ప్రపంచాన్ని ఏ రూపరహితమైన సర్వాధిష్ఠాన ప్రభువు నడిపిస్తున్నాడో-అద్దానిని "పిండమని" నామకరణము చేశారు. అండ పిండములనే ఈ రెండు దేనియందు పరిభ్రమించి మనుగడ సాగిస్తున్నవో-అట్టి బహిః ప్రదేశమును "బ్రహ్మాండ" మన్నారు. ఈ అండ పిండ బ్రహ్మాండములే జగత్తు అయింది. ఈ జగత్తు అంతా ఒకానొక ప్రభువు అధీనములో వుండి ఉనికిని సాగిస్తున్నందున, ఆప్రభువే మూలప్రకృతిగా-శుద్ధ చైతన్యముగా ఎరుగ వలెను. ఇదే శుద్ధఎరుక.

ఈ శ్లోకములో బట్టబయలైన బ్రహ్మము-అండపిండ బ్రహ్మాండములో నిండియున్నదని చెప్పబడింది. ఇంకా అది "బాహ్యం" అనికూడా అన్నారు. బాహ్యమనగా దేనిచేత కూడా మరుగుపడి వుండదని, బహిర్గతముగా, తేటతెల్లముగా ఉన్నదని భావము. అటువంటి బ్రహ్మమే అండపిండ బ్రహ్మాండములు నిండియున్నపుడు. ఇక జగత్తు ఎక్కడున్నదనే ప్రశ్న వుదయించక మానదు. ఆ జగత్తు ఉండేందుకు వేరొకచోటు వున్నదా? అనే సందేహము పొడసూపక మానదు. ఇక్కడే వేదాంతులకు-అన్యులకు ఉన్న జ్ఞానపరిధులు విశదమౌతాయి. అన్యులు వస్తు పరిజ్ఞానముతో సర్వము గుర్తిస్తారు.(MATERIALISED) అనగా భౌతికముగా ఉన్న స్థూలాంశముతో సర్వము గ్రహిస్తారు. అంతేగాని స్థూలవస్తువుదాటి పైకి వెళ్ళలేరు. అంతర్గత మనో దృగాంతాలు శోధించలేరు.అందువలన దృగ్గోచరమైన జగత్తు తప్ప వారికి ఇంకొకటి అవగాహన కాదు. బట్టబయలైన బ్రహ్మమునకు ఈ స్థూలాంశము లేదు. భౌతికము అంతకంటే కాదు. అందువలన బ్రహ్మమును కనుగొనలేక భౌతిక వాసనలు కలిగియున్న అండ

పిండ బ్రహ్మాండములే దర్శించగలుగుతారు. వేదాంతులు మాత్రము భౌతికములేని బట్టబయలునే దర్శిస్తారు. ఇది అండ పిండ బ్రహ్మాండములతో కూడుకున్న భౌతికజగత్తు అనిగానీ-అవధులులేని అనంత స్వరూపమైన బట్టబయలు అనిగానీ, విభజించక, అంతా బ్రహ్మమనే భావిస్తారు. అందువలన జగత్తు అనేది ఉన్నదని కానీ, దానికి వేరొక చోటు కావలెనను మాటకానీ రానేరాదు.

మరల ఈ శ్లోకములో బట్టబయలైన బ్రహ్మము లోపల-వెలుపల-అంతా నిండియున్నదని, ఇది తప్ప ఇంకొకటి ఏదీ లేదని నిర్ణయ వాక్యముతో చెప్పబడింది. అంతర్బహిశ్చ=అనగా లోపల-వెలుపల అని అర్థము. ఈ లోపల వెలుపల అనే వాక్యము దేనికి చెప్పబడిందో పరిశీలించాలి. సాధారణ అవగాహన కోసం ఎరుక ఆవరణ కలిగియుందని, పరిపూర్ణము నిరావరణమని బోధించబడింది. నిరావరణమైన బట్టబయలులో ఆవరణమనే పరిమితిని సృష్టించి, ఆ పరిమితమైన భాగములోనే ఎరుక మనుగడ సాగిస్తుందని అవగాహన కోసం చెప్పారు. ఈ పరిమితమైన ఆవరణములోనే అండ పిండ బ్రహ్మాండము లున్నాయి. ఇక లోపల-వెలుపల అనగా ఈ ఆవరణములోనూ, వెలుపల అనగా నిరావరణములోనూ బ్రహ్మము నిండియున్నదని భావము. లోపల వెలుపల అను రెండు భాగాలు చేసి, మధ్యస్థము సృష్టించ కూడదు. లోపల అంతా బ్రహ్మమే అయినపుడు అందు ఉన్నదని భావించిన జగత్తు శూన్యమైపోతుంది. ఇక లోపల-వెలుపల అంతా ఒకటే కాని రెండు భాగాలు కావు. అందుకే "అన్యం నాస్తీతి నిశ్చయం" అని యింకొకటి లేదని దృఢవాక్యంగా చెప్పారు.

బట్టబయలైన బ్రహ్మమే సర్వత్రా నిండియున్నపుడు సంకల్ప మాత్రమైన జగత్తు లేనే లేదని దృఢముగా నమ్మాలి. ఆ విధముగా ఎవరైతే నమ్ముతారో వారే సర్వజ్ఞులు కాగలరు. సర్వజ్ఞత్వము-కించిజ్ఞత్వము అను ద్వయదోషములు లేనివారే బ్రహ్మవేత్తలు. వారికి తర తమ బేధములుండవు. స్వకీయ పరకీయము లుండవు. అంతా బ్రహ్మమయముగానే గోచరిస్తుంది. వారే అచలురు. "ఏవ నసంశయః" అనగా ఇందుకు సందియములేదు. బ్రహ్మ జ్ఞానులకు మాత్రమే సర్వము బ్రహ్మమయముగా తోస్తుంది. కాని, అన్యులకు అఖండభావము అంతుబట్టదు. బ్రహ్మవేత్తకు ఇతర ప్రపంచముతో సంబంధం ఉండదు.

**శ్లో॥ సద్రూపం నాస్తి సర్వత్ర చిద్రూపం నాస్తి స్సర్వదా ।**
**ఆనంద రూపజ్ఞం నాస్తి అచలంచస్తి స్సర్వదా ।**
**సర్వానంద విహీనశ్చ అచలోయం సనాతనః ॥**

అర్థము : సత్+రూపం=సత్తు అనెడి జ్ఞానము వలన ఏర్పడిన అకారం. నాస్తి=లేదు. చిత్+రూపం=చిత్తు అనెడి జ్ఞానము వలన ఏర్పడిన ఆకారం. నాస్తి స్సర్వదా=ఎప్పుడున్నూ

లేదు. ఆనంద రూపజ్ఞం=సత్తు చిత్తుల సంధానములో ఏర్పడిన సచ్చిదానందం. నాస్తి=లేదు. అచలం=చలనంలేని బట్టబయలు. అస్తి=ఉన్నది. సర్వానందం=శివజీవైక్య సంధానము వలన ఏర్పడిన ఆనందం. విహీనశ్చ=లేకుండా ఉన్నదే. అచలోయం=ఈ ఉత్త బట్టబయలు. సనాతనః=కాలనిర్ణయమే లేని నాటి నుండి ఉన్నది.

**తాత్పర్యము :** సనాతనమైన ఈ అచల పరిపూర్ణ పరబ్రహ్మములో సత్తు అను పరమాత్మకాని, చిత్తు అను జీవాత్ముడు కాని లేరు. ఈ సత్తు చిత్తులను సంధానపరచి అనుభవించిన సచ్చిదానంద స్వరూపము కూడా లేదు. ఎటువంటి ఆనందము పొందనిది, ఏ వికారములు లేనిదే అచల పరిపూర్ణ పరబ్రహ్మము. ఇది సర్వకాల సర్వావస్థలయందు నిండి నిబిడీకృతమై యున్నది. ఇది సనాతనం.

**భావార్థము :** శుద్ధ చైతన్యమైన ఎరుక రెండు ఖండములై ఒకటి సత్తుగాను, యింకొకటి చిత్తుగాను ఏర్పాడ్డాయి. సత్తు పరమాత్మగాను, చిత్తు జీవాత్మునిగాను వేరు పడ్డాయి. సత్తు దేవతనువులైన అవ్యాకృతము-హిరణ్యగర్భము-ఈశ్వరవిరాట్-మూలప్రకృతి అను నాలుగు తనువులుగా విభజింపబడగా, చిత్తు స్థూల- సూక్ష్మ-కారణ-మహాకారణ అను నాలుగు తనువులయ్యాయి. ఈ అష్టతనువులే జగత్తుగా మారి దృశ్యప్రపంచమైనది. సత్తుతో కూడినది సద్రూపం అని, చిత్తుతో కూడినది చిద్రూపం అని వ్యవహరిస్తున్నాయి. సత్తుకు శివం ప్రధానాంశమై "శివోహం" అంటుంది. చిత్తుకు జీవుడు ప్రధానాంశమై "జీవోహం" అంటుంది. ఈ శివుడు-జీవుడు ఒక్కడే అయినప్పటికీ, ఉపాధిదోషము వలన భిన్నరూపులయి విభిన్న నామములతో పిలువబడుతున్నారు. ఈ శ్లోకములో యిటువంటి సత్తుతో కూడిన సద్రూపము కానీ, చిత్తుతో కూడిన చిద్రూపము కానీ బట్టబయలైన ఆ పరిపూర్ణ పరబ్రహ్మమందు లేవని నొక్కి వక్కాణించారు.

"ఆనంద రూపం నాస్తి అచలంచస్తి స్సర్వదా" అని, ఆనందరూపం కూడా లేదు-కేవలం అచల పరిపూర్ణ పరబ్రహ్మమే సర్వదా నిండివున్నదని చెప్పబడింది. సద్రూపము-చిద్రూపముతో బాటుగా ఈ ఆనంద రూపం కూడా లేదని వక్కాణించడంలో అఖండానుభవ స్థితి చెప్పబడింది. ఆనందరూపం అనేది ఎక్కడ ఉత్పన్నమౌతుందో పరిశీలించాలి.

"అనందో బ్రహ్మ" - అని ఆనందంపొందే స్థితిలో బ్రహ్మమై వున్నట్లు కొందరు భావిస్తారు. శివ జీవైక్య సంధానములో ఉత్పన్నమైన సచ్చిదానందం బ్రహ్మం కాదు. చిత్తును సత్తులో ఐక్యం చేసిన ఆనందం ఎంతకాలం ఉంటుంది? జీవాత్ముడైన చిత్తు-పరమాత్ముడైన సత్తు ఒకప్పుడు ఏకరూపంతో వుండి, ఉపాధి దోషము వలన విడిపోయారు. తిరిగి జీవాత్ముడైన సాధకుడు ప్రాణాయామ - ప్రత్యాహార ధారణ - సమాధి మొదలగు సాధనలతో చిత్తుని చీకాకు పరచి, తేజోమయునిగా తయారుచేసి,

సహస్రారకమలములో బిందు స్వరూపుడై వెలుగుతున్న కుండలీనాథునితో సంధానపరచి, బాహ్య-అంతరేంద్రియ బంధనల నుంచి తప్పించుకొని తదాత్మ్యములో ఉన్న సచ్చిదానందము బ్రహ్మాభావమనుటకు చెల్లదు. ఒకప్పుడు కలసివున్న సత్తు చిత్తులు కారణాంతంగా ఎలా విడిపోయినవో, అదేవిధముగా ఈ సచ్చిదానందం కూడా శాశ్వతముగా ఉండకుండా మరల విడిపోతున్నాయి. ఇది అశాశ్వతము కాబట్టి శాశ్వతమైన బ్రహ్మమనుటకు చెల్లదు. "సర్వానంద విహీనశ్చ-అచలోయం సనాతన" అని చివరగా చెప్పినట్లు ఏ ఆనందము పొందనిదే సనాతనమైన అచల పరిపూర్ణ పరబ్రహ్మము. ముద్రలక్ష్యములో ప్రణవఝూంకారమైన "నాదానందం" కానీ, శుభ్రపరచిన చిత్తులో ఏర్పడిన "చిదానందం" కానీ, శుద్ధిచేయబడిన జ్ఞానములో ఉద్భవించిన "జ్ఞానానందం" కానీ బ్రహ్మాభావము అనుటకు చెల్లదు.

ఆనందము కూడా ద్వయదోషములతో కూడుకున్నదే ! ఆనందానికి దుఃఖము (విచారము) తోడైవున్నది. సంతోషానికి ప్రతీక ఆనందమైతే దుఃఖానికి నిలయం విచారమైంది. ఈ విధముగా మార్పులు చెందేది ఏదికూడా బ్రహ్మాభావము కానేకాదు. సత్యమై-నిత్యమై-శాశ్వతంగా ఒకేరీతిలో ఉన్నదే సనాతనం. అదే అచల పరిపూర్ణమైన బాహ్యబ్రహ్మము.

**శ్లో॥ ఆనంద రహిత మచలం కర్తృ కార్య వివర్జితం ।**
**సత్యా సత్య విహీనంచ విద్యావిద్య వివర్జితం ।**
**ద్వైతా ద్వైత విహీనంచ ధర్మా ధర్మ వివర్జితం ॥**

**అర్థము :** ఆనంద రహితం=ఎటువంటి ఆనందము కూడా లేనిది. అచలం=అచల పరిపూర్ణ పరబ్రహ్మము. కర్తృత్వము=కార్యము చేయుటకు బాధ్యత వహించుట. కార్యము=కర్మ వలన నిర్దేశించబడిన పని. వివర్జితం=విడచిపెట్టవలెను. సత్యం=నిజమైనది. అసత్యం నిజము కానిది. విహీనంచ=లేనిది. విద్య=జ్ఞానము. అవిద్య=అజ్ఞానము. ద్వైతము=జీవాత్మ, పరమాత్మ రెండుగా విడదీసి చెప్పునది. అద్వైతము=జీవాత్మ, పరమాత్మ వేరుగా లేవని, రెండూ ఒకటే అని చెప్పునది. ధర్మము=కర్తవ్యము. అధర్మము=కర్తవ్యము వదలుకొనుట. వివర్జితం=విడువ దగినది.

**తాత్పర్యము :** శివ జీవైక్య సంధానము వలన కలిగిన సచ్చిదానందం కానిదే అచల పరిపూర్ణ పరబ్రహ్మము. అది కార్యము చేయదు, కార్యము చేయుట వలన లభించే కార్య ఫలితము కూడా పొందదు. ఇది సత్యము అది అసత్యము అనికాని, ఇది నిత్యము, అది అనిత్యము అనికానీ, ఇది జ్ఞానము అది అజ్ఞానము అనిగానీ ఏమీ ఎరుగనిదే బయలు. అందు జీవేశ్వరులనే రెండు ఉన్నవి అని

ఎరుగదు. ఈ రెండు ఏకరూపుడైన శుద్ధచైతన్యుడై వున్నాడని కూడా తెలియదు. దానికి కర్తవ్యము అనే బాధ్యతలేదు. ఏమీలేని-ఏదీకానీ యీ ఉత్త బట్టబయలే బ్రహ్మము.

**భావార్థము :** బ్రహ్మానందమే బ్రహ్మభావమని, అదే శాశ్వతమని కొందరు చెప్పినందుకు, ఆనందం బ్రహ్మము కాదని మరొక మారు ఈ శ్లోకములో చెప్పబడింది. ఆనందమనే ప్రక్రియ అనుభూతికి వచ్చేటప్పుడు, అంతకు మించినది ఇంకొకటి లేదని ఆనందించేవారు చెప్పుకుంటారు. శాశ్వతమైనది-సత్యమైనదీ వెదుకుతున్న అచల భావజ్ఞులు లిప్తకాలంలో ఏర్పడి-లిప్తకాలంలో అణగారిపోతున్న యీ ఆనందాన్ని నమ్మరు. బ్రహ్మభావము దృఢపడడం కోసం అశాశ్వతమైనవి అన్నీ విసర్జిస్తారు. బ్రహ్మభావము పదే పది సార్లు వివరిస్తారు.

కార్యము చేసినవాడు జీవుడు. కర్తృత్వము వహించినది ఆత్మ! కార్యము చేసిన వాడు ఆకార్యము యొక్క కార్యఫలము అనుభవించక తప్పదు. ఆ ఫలితము మంచిదైనా-చెడ్డదైనా అనుభవించక తీరదు. అయితే అటువంటి కార్యము చేయించదానికి కారణభూతు దొకడుండాలి. కారణం లేనిదే కార్యము జరగదు. అటువంటి కారణమునకు కారణమైనదే "కర్మ" అని పిలవబడుతుంది. ఆగామి- సంచిత-ప్రారబ్ధ కర్మలందు ప్రారబ్ధము అనుభవించదానికే జన్మ ఎత్తవలసి వచ్చినందున ఆ కర్మానుసారంగానే కార్యము జరుగుతుంది. సత్కర్మకానీ, దుష్కర్మకానీ జీవుడు అనుభవించక తప్పదు. అయితే ఈ కర్మకు కర్త ఎవరంటే-అఖిలాండ స్వరూపుడైన ఆత్మయే. అందుకే అతడు యీ కర్మకు కర్తృత్వము వహిస్తున్నాడు. అటువంటి కర్తృత్వం వహించే ఆత్ముడు కానీ, కార్యము చేస్తున్న జీవుడు కానీ బట్టబయలులో లేరు. కాబట్టి కర్తృ కార్య వివర్జితం అనగా ఈ రెండునూ నిరసించాలి అని ఈ శ్లోకములో చెప్పారు. అంతేకాదు. సత్యము-అసత్యము అనే విషయాలు దానికి తెలియవు. పరబ్రహ్మం సత్యమైనదని, జగత్తు అసత్యమైనదని మనమే చెప్పుకొంటున్నాము. వాటి ఉనికిని బట్టి మనమే నిర్ణయిస్తున్నాము. అంతేకాని బట్టబయలుకు సత్యమై వున్నానా? అసత్యమై వున్నానా? అనే తన ఉనికి తనకే తెలియదు. కారణమేమంటే – అందు పంచతన్మాత్ర సమితిదైన శబ్ద-స్పర్శ-రూప-రస-గంధములు లేనందున దాని సంగతి దానికే తెలియదు.

ఇక "విద్యా విద్య వివర్జితం" అని చెప్పారు. విద్య అనగా జ్ఞానము. అవిద్య అనగా జ్ఞానము లేకపోవడము. అంటే అజ్ఞానమన్నమాట. తెలుసుకొనడం జ్ఞానము, తెలుసుకో లేకపోవడం అజ్ఞానము అవుతుంది. తెలుసుకొనడమే ఎరుక-తెలుసుకోలేక పోవడమే మరుపు. జ్ఞానము, అజ్ఞానము అనే ద్వయ దోషాలు లేని బ్రహ్మమందు ఎరుక మరుపులు అనేవి ఉండనే ఉండవు. అందువలన ఎరుక మరుపులతో కూడుకున్న జగత్తుని నిరసిస్తేనే బ్రహ్మభావము పొందగలరు అని దీనిభావము.

ద్వైతము-అద్వైతము, ధర్మము-అధర్మము అనేవికూడా అచల పరిపూర్ణములో లేవు. నడిచేది ఒకటైతే నడిపించేవాడు యింకొకడున్నాడు అనే ద్వంద్వ ప్రకృతులకు యిందులో తావులేదు. నడిచేవాడూ అతడే-నడిపించేవాడూ అతడే! అనే ఏకత్వ నిరూపణ కూడా యిందులో లేదు. నడిచే జీవుడు కానీ, నడిపించే ఆత్ముడు కానీ మధ్యలో వచ్చి మధ్యలోనే నశించిపోతారు. వారీ పరబ్రహ్మములో లేకనే వచ్చిన వారు. అదే విధముగా లేకుండానే పోతారు. వారి సంగతులు పరబ్రహ్మమునకు తెలియవు. అందువలన దేనికి కూడా భాద్యత వహించకుండా, భాద్యత వహించవలసిన భావస్ఫురణ లేకుండా నిశ్చలమై-నిర్మలమై-నిరాకారముగా బట్టబయలు ప్రస్ఫుటముగా ఉన్నది.

**శ్లో॥ బంధా బంధాది రహితం\అమృతం చాస్తి స్సర్వదా ।**
**సూక్ష్మా త్సూక్ష్మ తరం నాస్తి\మహితో న్మహిత వర్జితం ॥ 7**

**అర్థము :** బంధము=ఒకదానికి కట్టుబడి పోయినది. బంధాది=బంధించుటకు సహాయపడే యితర విషయములతో. రహితం=లేవు. అమృతం=చావు లేనిది. అస్తి=ఉన్నది. సర్వదా=ఎల్లప్పుడు. సూక్ష్మం=అతి చిన్న కణము. సూక్ష్మతరం=అతి చిన్నదై వున్నది. నాస్తి=లేదు. మహత్=మహిమ. మహిత=మహిమకు లోబడిపోయినది. వర్జితం=విడువ వలెను.

**తాత్పర్యము :** బట్టబయలైన అచల పరిపూర్ణము దేనికి కూడా బందీగా కట్టుబడిపోయినది కాదు. తుదకు చావు పుట్టుకలకు కూడా చిక్కకుండా మృతము(చావు)లేని అమృతమై వున్నది. అది సర్వకాల సర్వావస్థలయందు కనుగొన్ననూ ఒకే తీరుగా ఉంటుంది. అందులో ఎటువంటి మార్పులుండవు. అది ఆత్మవలె సూక్ష్మాంశము కాజాలదు. సూక్ష్మములో సూక్ష్మమైన పరమాత్మ అంతకంటే కాదు. మహత్తులు-మహిమలు అందులో లేక ఉత్తదైన బట్టబయలుగా వున్నది. అది నిరుపాధికము, నిస్తేజమై నిరావరణమై వున్నది.

**భావార్థము :** ఈ ఉత్త బట్టబయలును ఏదీ బంధించలేదు. ఒకదానికి మించినది యింకొకటి వున్నప్పుడే కదా ఒకటికి యింకొకటి బందీ కాగలదు. బట్టబయలుకు మించినది ఏదీ లేనందున దీనిని బంధించగల శక్తి కాని, యుక్తులు కానీ లేవు.

బంధము-బంధనము గురించి ఆలోచిస్తే మనదేహమే జీవుని యొక్క బంధనలో వున్నది. ఆ జీవుడే తొలగిపోతే దేహానికి ఉనికిలేదు. ఈ జీవుడు మాత్రము స్వతంత్రుడనుకుంటే-అదీ పొరపాటే. జీవుడు అధిష్ఠానుడు కాదు. అది ఆత్మయొక్క ప్రభావమునకు లోబడివుంది. సర్వజీవ చరాచరములకు నటన సూత్రధారిగా వున్న

ఆత్ముడు, కర్మఫలము అనుభవించడానికి జీవుని సృష్టించింది. అందువలన ఆత్మబంధనములో జీవుడు ఉండవలసినదే కదా! ఈ ఆత్మమాత్రము స్వయంశక్తి సంపన్నుడు అంటే ఆత్మకూడా గుణత్రయము వలన శక్తిహీనుడై పరమాత్మకు లోబడి వున్నాడు. పరమాత్మ స్వయంభవుడైనప్పటికీ, తాను వచ్చిన దారి తనకు తెలియక, ఒకానొక సమయంలో నిరాధారుడై పోయాడు. ఈ విధంగా ఒకటికి యింకొకటి మించినదైనందున, ఒకరి అధీనములో యింకొకరుండక తప్పలేదు. ఇక బట్టబయలుకు ఏదీ సాటిరానందున అది బంధమునకు కానీ, బంధించుటకు చేసే ఏర్పాట్లకు కానీ అది లొంగదు, పట్టువడదు.

"అమృతంచాస్తి స్సర్వదా" అని చెప్పారు. మరణం లేకుండా సర్వదా ఉన్నది అని దీనిభావము. మరణం అనేది వుంటే-అది జనించి వుండాలి. జననము వుంటేనే మరణం వుంటుంది. బట్టబయలు పుట్టలేదు కాబట్టి అది గిట్టనిదై అమృతమైంది. అది సర్వకాల సర్వావస్థలందు నిండి నిబిడీకృతమై వున్నదే కాని, ఇక్కడ ఉన్నది-అక్కడ లేదు అని చెప్పలేము. సూదిమోపడానికి కూడా సందులేక ఉన్నది కాబట్టి సర్వదా అస్తి అన్నారు.

"సూక్ష్మాత్సూక్ష్మతరం నాస్తి" అని శ్లోకములో చెప్పబడింది. సూక్ష్మమైన పదార్థము కోసం విచారించాలి. భూనభోంతరాళాలు ఆవరించియున్న ఈ జగత్తుకు సూక్ష్మమైన ఆత్మస్వరూపమే ఆధారమై వున్నది. అంతర్లీనమైయున్న అటువంటి ఆత్మభావాన్ని గ్రహించకుండా బాహ్యాకృతిగా ఉన్న జగత్తునే దర్శిస్తూ, యిదే నిజమైనదని భ్రమలో వున్నారు. ఈ బాహ్యాకృతి ప్రకృతికి దర్పణం వంటిది. అందులో ఉన్న సూక్ష్మాంశము కనుగొనడానికి అంతర్మధనము కావాలి. అవి చూపించగల సత్తావున్న అచల గురువులు కావాలి. అప్పుడే అంతరంగ మదనములో ఆత్మ దర్శనము కాగలదు.

ఆత్మ సూక్ష్మమైనది. సూక్ష్మాతి సూక్ష్మముగా కూడా చెప్పవచ్చును. అదే భూ నభోంతరాళాలు ఆక్రమించియున్న అతిపెద్ద వస్తువు కూడా కాగలదు. దీని అసలు రహస్యము కనుగొంటే-ఇది తనకు తానై వచ్చిన అతిసూక్ష్మ కణముగానే చెప్పాలి. ఏమీలేని-ఏమీ కాని ఈ ఉత్త బట్టబయలందు తనకు తానై వచ్చిన ఈ సూక్ష్మవస్తువు చైతన్య ప్రభావము వలన కదలిక యేర్పడి, ఒకచోట వుండనేరక, స్థానభ్రంశము చేసింది. అటువంటి కదలికల వల్లను రూపాంతరాలు పొంది అనేక రూపాలు సృష్టించుకొంది. ఎన్ని రూపాలు ధరించినా ఎంత మేరకు ఆవరించినా, అందులో అందర్గర్భితంగా సూక్ష్మమై-సూక్ష్మాంశంగా వెలుగొందుతున్నదే తప్ప-తాను నిర్మించిన రూపాలను విడచిపెట్టి వుండలేదు. ఒక మర్రి విత్తనంలో మహావృక్షము ఇమిడియున్నట్లు ఈ సూక్ష్మాంశములోనే ఈ సమస్త జగత్తు దాగియున్నది. మర్రివిత్తనం అదే విధంగా వుంచినట్లయితే సూక్ష్మవస్తువు గానే వుంటుంది. అది భూమిలో పాతి, ప్రకృతిని తోదు

చేస్తే మహావృక్షమై-ఆకులు, కొమ్మలు పుట్టుకొస్తాయి. అదే విధముగా సూక్ష్మమైన ఈ ఆత్మడు గుణప్రభావం కలిగి ఉండడం వలన, చైతన్యము అనే కదలిక కలిగి, అటూయిటు ప్రాకడం వలన అందునుండి శబ్దము-శబ్దమునుండి స్పర్శ, స్పర్శనుండి రూపము, రూపమునుండి రసము, రసమునుండి గంధము-అనే పంచ తన్మాత్రలు పుట్టి, పంచభూతములుగా భౌతిక ఆకారము ధరించింది. ఈ పంచభూతముల కలయిక వలన జగత్తు ఏర్పడింది. జగత్తులో చరములు-అచరములు ఉన్నప్పటికీ, అన్నిటి యందు అతిసూక్ష్మ కణముగా ఈ ఆత్మడు నిండియే వున్నాడు.

ఈ సూక్ష్మ పదార్థమునకు రూపము లేదు. నామము లేదు. అయినప్పటికీ అగోచరముగా అన్నిరూపాల్లోనూ నిండియుంది. అందుకే దీనికి "మాయ" అన్నారు, "మహత్తు" అన్నారు. మాయా మోహితమైన "భ్రాంతి" అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఇది జగత్తుకు ఆధారమైన సూక్ష్మపదార్థము. స్థూలాంశమును నడిపిస్తున్న కేంద్రబిందువు. భౌతికమైన ఈ జగత్తు ఉన్నంత వరకు దీని ఉనికి అంతటా నిండివుంటుంది. జగత్తు లేనపుడు దీని ఉనికి ఉండనే వుండదు. అచల పరిపూర్ణ పరబ్రహ్మములో జగత్తు అనేది లేదు కాబట్టి ఈ సూక్ష్మమైన పరిజ్ఞానము కూడా అందులో లేనేలేదు.

"మహతో న్మహిత వర్జితం" అని చెప్పబడింది. అనగా అచల పరిపూర్ణ పరబ్రహ్మములో మహత్తుగానీ, మహిమలుగానీ లేవు అని అర్థము. మహత్తు అనేది మాయలో పుట్టింది. ఆ మాయాశక్తి వలన మహిమలు పుట్టగలవు. ఉన్నది లేనట్లు-లేనిది ఉన్నట్లు కల్పించడమే మాయ ! గారడివాడు టెంకాయ భూమిలో నాటి, క్షణంలో మొక్కను పుట్టించి, ఆకులు కొమ్మలు అక్షణం లోనే పుట్టినట్లు భ్రమ కల్పిస్తాడు. ఇది గారడి వాడి నేర్పరితనము-హస్తలాఘవమే కాని, ఆ క్షణకాలంలో మొక్క పుట్టనే పుట్టదు. దానిని మహిమ అనిగానీ, మహత్తు అనిగానీ అనలేము. అదేవిధముగా కొందరు క్షుద్ర దేవతారాధకులు మంత్ర తంత్రాలతో మహిమలు చేస్తుంటారు. మనలో స్థిర సంకల్పము లేక-చిత్తభ్రమ వలన మహిమ-మహత్తు అనుకుంటున్నామే కాని, మహిమలకు ఆధారము లేదు. మహత్తు అంతకంటే కాదు.

ఇంకొక విధముగా పరిశీలిస్తే-మంత్రములకు మహిమలు వున్నట్లు చెప్తారు. సాధకుడు బీజాక్షరములతో ఆత్మనిగ్రహంతో అధిష్ఠాన ప్రభువుని ఆవాహనం చేసుకున్నపుడు శబ్దములో శుద్ధి ఏర్పడి, అభూత కల్పనలకు ఆస్కారమున్నట్లు వచించారు. అధిష్ఠాన ప్రభువులో మొట్టమొదటగా ధ్వనియే పుట్టింది. ఆ ధ్వని శబ్దమై స్వరముగా మారి అక్షరమైంది. ఈ అక్షరము వల్లనే సమస్త జగమైనపుడు, అక్షరమునకు ఒక శక్తి ఉన్నట్లే ధృవపడుతుంది. అటువంటి శక్తి గల అక్షరాలే బీజాక్షరాలైనవి. వాటి సమ్మేళనమే మంత్రముగా చెప్పారు. కాబట్టి బీజాక్షర సముదాయమునకు ప్రకృతిని లోబరుచుకొనే శక్తి వుండవచ్చును. పురాణకాలంలో సాధకులు ఈ బీజాక్షర సముదా యముతోనే సంకల్ప రహితులై సాధనలు చేసి మనోదృఢత్వము సాధించి,

తపోశక్తి సంపన్నులై శాపములు పెట్టినట్లు, అద్భుతాలు సృష్టించినట్లు చెప్పుకొన్నారు. ప్రకృతితో ముడిపెట్టుకున్న వారు ప్రకృతిపై విజయం సాధించారేమో కాని. నిష్కృతి కోసం ఆలోచించే అచల స్థితి పరులకు మాత్రము ఈ ప్రకృతి రహస్యాలు ఛేదించి, ప్రకంపనాలు సృష్టించ వలసిన అవసరము లేదు. అందుకే ఈ మంత్రములు– మహిమలూ అన్నీ ప్రకృతితో సంబంధములేని అచల పరిపూర్ణ పర బ్రహ్మమునకు వర్తింపవు అని చెప్పబడింది.

మహిమలు–మహత్తులకు లొంగిపోయినవారు చిత్తచాంచల్యమునకు లొంగినవారని భావించాలి. దృఢ చిత్తులైనవారికి, తనలోని భ్రాంతి జన్యమైన భ్రమకు లోబడనివారికి యీ సాధనాపేక్షతో సంబంధము లేదు. మహిమలు–మహత్తులు క్షణభంగురాలు. నిజం కానివి. అవి బ్రహ్మములోనే లేనపుడు–బ్రహ్మాభావజ్ఞులకు కూడా వీటి పరిశీలన అనవసరం.

**శ్లో॥ అవేద్య మసంగ మబాధ్య మబోధ్య మలక్ష్య మకర్మః ।**
**అప్రమేయ మద్వయం నిష్క్రియం పరమాచలం ॥**

**అర్థము :** అవేద్య=చెప్పుటకు వీలుకానిది. అసంగమం=కలియుటకు అవకాశం లేనిది. అబాధ్యం=బాధ్యత వహించనిది. (కర్తృత్వము లేనిది) అబోధ్య=బోధించనిది. అలక్ష్యము=ఏ లక్ష్యము లేనిది. అకర్మ=కర్మకానిది. అప్రమేయం=జోక్యం చేసుకొననిది. అద్వయం=తనకు సాటియైనది యింకొకటి లేనిది. నిష్క్రియం=ఏ పని చేయనిది. పరమాచలం=పరబ్రహ్మమైన అచల పరిపూర్ణము.

**తాత్పర్యము :** ఈ అచల పరిపూర్ణ పరబ్రహ్మము ఇట్టిది–అట్టిది అని చెప్పుటకు వీలుపడదు. అది యింకొక దానితో కలియదు. దేనికి కూడా కర్తృత్వము వహించదు. ఎటువంటి బోధలు చేయజాలదు. ఏదైనా లక్ష్యముతో ఉండవలసిన పనిలేదు. అది పని చేయదు. ఏ ప్రమేయము కూడా లేదు. తనకు సాటియైనది యింకొకటి లేనిదై చలన రహితముగా సర్వసంపూర్ణమై నిండియున్నది.

**భావార్థము :** బ్రహ్మము అవేద్యము, అది నామరూపక్రియా శూన్యమై వున్నందున పేరుపెట్టి చెప్పలేము. ఇదిగో ఈ రూపముతో ఉన్నదని చూపించలేము. క్రియల ద్వారా పలికించలేము. అందువలన గురుపుత్రులు కానివారికి అది అగమ్య గోచరంగా ఉంటుంది. నిజంగా పరికిస్తే దానిని అపరోక్ష భావము వలన తెలియ గలరు. అఖండమైన గురుబోధలో మరుగులు విడనాడగలరు. అంతేకాని ప్రత్యక్ష పరోక్ష భావములతో చెప్పనలవి కాదు. అందులో లేకనే ఉన్నట్లు తోచబడుచున్న దృశ్య ప్రపంచాన్ని లేకచేసినపుడు మాత్రమే పరిపూర్ణ భావము దృఢపడుతుంది. ఇది అచలగురువులకే సాధ్యపడగలదు.

అసంగ మనగా ఇంకొక దానితో కలియదని భావము. పాలు నీళ్లలో కలియగలవు. కట్టె అగ్నితో మండగలదు. వాయువు గంధపూరితము కాగలదు. అంతేకాని స్వజాతి కానివాటితో ఏదీ కలియలేదు. బట్టబయలు వంటిదే యింకొకటి ఏదైనా వుంటే అందులో యిది కలియగలదు. కాని, అటువంటి స్వజాతి వస్తువు కానీ, విజాతి వస్తువు కానీ లేనందున యీ ఉత్త బట్టబయలు ఎందులోనూ కలియదు, అలాగునే వేరుపడదు.

ఉపాధి దోషముల వలన ఏర్పడిన పంచాత్మలు ఒకదానితో యింకొకటి కలసే అవకాశమున్నది. అందువలన ఆత్మ సంభరితమైనది ఏదికూడా అసంగమనుటకు వీలుకాదు. అందువలన అది బ్రహ్మము కాజాలదు.

అబాధ్య మనగా దేనికి కూడా కర్తృత్వము వహించనిది అని అర్థము. కర్తృత్వము అనే బాధ్యత తీసుకున్నపుడు భోక్తృత్వము అనే అనుభవించే స్థితికి కూడా రావాలి. బట్టబయలు దేనికి కూడా కర్తృత్వము వహించలేదు. బట్టబయలందు చరాచరము లున్నట్లు దానికి తెలియదు. ఈ బయలు వల్లనే అవి రాలేదు. నిండు సముద్రములో మత్స్యజీవరాసులు ఎలా కలిగి అందులో సంచరిస్తూ అందులోనే లయమైనా సముద్రానికి ఎట్లు తెలియదో, అదే విధముగా బయలందు సంచరించు జీవధారుల సంగతి బయలుకు తెలియదు. చేపలు పుట్టడానికి సముద్రమే కారణమని కొందరు భ్రమిస్తారు. సముద్రము ఉండడం వల్లనే మత్స్యసంతతి కలిగింది కాబట్టి సముద్రము కారణమని నిరూపిస్తారు. కాని అది నిజం కాదు. సముద్రము నీరుతెచ్చి ఒకచోట గాలి-వెలుతురు చొరవని ప్రదేశంలో బంధిస్తే అందులో చేపలు తమంతట తాముగా పుట్టలేవు కదా! సముద్రమే ఆజీవ కోటికి ఆధారమైనపుడు ఇందులో ఎందుకు పుట్టలేదు. జీవకోటి పుట్టడానికి వేరే కారణముంది. అంతేకాని సముద్రము కారణం కాదు. అదేవిధముగా బయలులో జీవకోటి ఉండడానికి బయలు కారణం కాదు. జీవతత్త్వము ఎరిగినవారికి యధార్థము తెలుస్తుంది. బయలు జీవకోటితో ఎట్టి సంబంధము లేనందున దేనికి కూడా బాధ్యత వహించవలసిన పని లేదు. పిల్లకు తల్లి బాధ్యత వహించినట్లుగా జీవాత్ముడికి పరమాత్ముడు బాధ్యత వహించాలి తప్ప బట్టబయలుకు బాధ్యత ఉన్నదనుట నిజం కాదు.

బయలు అబోధ్యము-అలక్ష్యము-అకర్మము-అని యీ శ్లోకములో చెప్పారు. బయలులో శబ్దములేదు కాబట్టి బోధించలేదు. దీనికి లక్ష్యములేదు, కర్మ చేయదు. పంచతన్మాత్ర సమితితో కూడిన ఎరుకకే లక్ష్యము-కర్మ ఉంటుంది. ఎరుక అనేదే లేనపుడు బయలులో ఏమీ ఉండదు.

ఏదైనా కర్మ అనగా పని చేయడానికి ఒక లక్ష్యము వుంటుంది. అటువంటి లక్ష్యసిద్ధి కోసమే కర్మలు ఆచరించాలి. ఈ జీవుడు తనలో ఉన్న ఆత్మను చూడాలంటే సాధనల వలన ఇంద్రియవ్యాపారము, మనోవ్యాపారము అరికట్టి అంతర్గతముగా దృష్టి నిలిపి,

చిత్స్వరూపమైన బిందువును తేజోమయునిగా తయారుచేసి, ఆ దివ్య స్వరూపములో ఆనందమయునిగా ఉండడమే ఒక లక్ష్యము. ఆ ఆనందం పొందేటందుకు ముద్రభావములో తన లక్ష్యమైన చిత్స్వరూపాన్ని చూడగలుగుతారు. పంచముద్రలైన ఖేచరి - భూచరి - షణ్ముఖి - శాంభవి, - మధ్యమ- అను వాటి లక్ష్యమంతా ఈ రూపాన్ని దర్శించడమే ! అటువంటి అక్ష్యసిద్ధికోసము సాధకుడు శ్రమిస్తాడు. తన మనోబుద్ధులు అరికట్టి, బాహ్యముగాను, అంతరంగములోనూ నిర్వ్యాపారము చేసి, జ్ఞాన చక్షువు వలన నిర్ణయ పద్ధతుల ద్వారా ఆత్మానుభూతిని పొందగలుగుతాడు. అదే అతని లక్ష్యము. అటువంటి లక్ష్యములు లేనిదే పరబ్రహ్మము. దానికి లక్ష్యముగాని, ఆ లక్ష్యము కోసము ఎటువంటి కర్మకూడా చేయవలసిన పనిగాని అచలమునకు లేదు.

అద్వయం అని మరల చెప్పబడింది. అనగా తనకు సాటియైనది యింకొకటి లేదని అర్థము. పరిపూర్ణ పరబ్రహ్మమునకు సాటియైనది ఎక్కడా ఎప్పుడూ లేదు. దానికి సాటియైనది రెండవది లేదని భావము. అది నిష్క్రియం అని చెప్పబడినది. క్రియలు దానిలో లేవు. పనిచేయాలంటే-పని చేసేవాడు-పనితనం ఉండాలి. వారే కర్త-కర్మ-క్రియలు. ఇవి ఎరుక ప్రభావము వలన చేయబడుతున్నవే కాని, ఉత్త బట్టబయట యీ త్రిపుటలు ఉండనే వుండవు.

అందువలన అది అచలమై అనంతమై, అభేద్యమై అంతటా అలరారుతున్నది. అదే ఉత్త బట్టబయలు. నిష్క్రియం

శ్లో॥ నిష్కళం నిరాకారం పూర్ణం నిరవద్యం నిరామయం ।
నిర్దేశ రహితం నిత్యసత్యం బాహ్యబ్రహ్మేతి నిశ్చయం ॥

Del

**అర్థము** : నిష్కళ=కళ అనే తేజము లేనిది. నిరాకారం=ఎటువంటి స్వరూపము లేనిది. పూర్ణం=అంతటా నిండియున్నది. నిరవద్యం=నాశనము కానిది. నిరామయం=ఏమియు చేయనిది. నిత్యసత్యం=శాశ్వతముగా ఉండునది. బాహ్యబ్రహ్మేతి=బట్టబయలైన బ్రహ్మమే. నిశ్చయం=నిజమైనది.

**తాత్పర్యము** : బట్టబయలైన బ్రహ్మమునందు నాదబిందు కళలతో సృష్ఠికి మూలకారణమైన ప్రణవములేదు. దానికి నాశనము లేదు. ఏమియు చేయదు. ఇంకొకరిని ఆదేశమిచ్చు ఆదిపత్యము కూడాలేదు. అది ఎటువంటి మరుగులులేక అంతటా నిండి పూర్ణమై వున్నది. అదే నిజమైనది.

**భావార్థము** : బట్టబయలునకు "బాహ్యబ్రహ్మము" అని చెప్పవచ్చును. బాహ్యము అనగా దేనిచేతను కప్పబడకుండా, దేనిచేతను మరుగు పడకుండా, తేట తెల్లముగా ఉన్నదానిని బాహ్యమని అంటారు. సూర్యుడు మేఘములచేత మరుగు పడగలడు. వాయువు

చిత్స్వరూపమైన బిందువును తేజోమయునిగా తయారుచేసి, ఆ దివ్య స్వరూపములో ఆనందమయునిగా ఉండడమే ఒక లక్ష్యము. ఆ ఆనందం పొందేటందుకు ముద్రభావములో తన లక్ష్యమైన చిత్స్వరూపాన్ని చూడగలుగుతారు. పంచముద్రలైన ఖేచరి - భూచరి - షణ్ముఖి - శాంభవి, - మధ్యమ- అను వాటి లక్ష్యమంతా ఈ రూపాన్ని దర్శించడమే ! అటువంటి అక్ష్యసిద్ధికోసము సాధకుడు శ్రమిస్తాడు. తన మనోబుద్ధులు అరికట్టి, బాహ్యాముగాను, అంతరంగములోనూ నిర్వ్యాపారము చేసి, జ్ఞాన చక్షువు వలన నిర్ణయ పద్ధతుల ద్వారా ఆత్మానుభూతిని పొందగలుగుతాడు. అదే అతని లక్ష్యము. అటువంటి లక్ష్యములు లేనిదే పరబ్రహ్మము. దానికి లక్ష్యముగాని, ఆ లక్ష్యము కోసము ఎటువంటి కర్మకూడా చేయవలసిన పనిగాని అచలమునకు లేదు.

అద్వయం అని మరల చెప్పబడింది. అనగా తనకు సాటియైనది యింకొకటి లేదని అర్థము. పరిపూర్ణ పరబ్రహ్మమునకు సాటియైనది ఎక్కడా ఎప్పుడూ లేదు. దానికి సాటియైనది రెండవది లేదని భావము. అది నిష్క్రియం అని చెప్పబడినది. క్రియలు దానిలో లేవు. పనిచేయాలంటే-పని చేసేవాడు-పనితనం ఉండాలి. వారే కర్త-కర్మ-క్రియలు. ఇవి ఎరుక ప్రభావము వలన చేయబడుతున్నవే కాని, ఉత్త బట్టబయట యీ త్రిపుటలు ఉండనే వుండవు.

అందువలన అది అచలమై అనంతమై, అభేద్యమై అంతటా అలరారుతున్నది. అదే ఉత్త బట్టబయలు.

**శ్లో॥ నిష్కళం నిరాకారం పూర్ణం నిరవద్యం నిరామయం ।**
**నిర్దేశ రహితం నిత్యసత్యం బాహ్యబ్రహ్మేతి నిశ్చయం ॥**

**అర్థము :** నిష్కళ=కళ అనే తేజము లేనిది. నిరాకారం=ఎటువంటి స్వరూపము లేనిది. పూర్ణం=అంతటా నిండియున్నది. నిరవద్యం=నాశనము కానిది. నిరామయం=ఏమియు చేయనిది. నిత్యసత్యం=శాశ్వతముగా ఉండునది. బాహ్యబ్రహ్మేతి=బట్టబయలైన బ్రహ్మమే. నిశ్చయం=నిజమైనది.

**తాత్పర్యము :** బట్టబయలైన బ్రహ్మమునందు నాదబిందు కళలతో సృష్టికి మూలకారణమైన ప్రణవములేదు. దానికి నాశనము లేదు. ఏమియు చేయదు. ఇంకొకరిని ఆదేశమిచ్చు ఆదిపత్యము కూడాలేదు. అది ఎటువంటి మరుగులులేక అంతటా నిండి పూర్ణమై వున్నది. అదే నిజమైనది.

**భావార్థము :** బట్టబయలునకు "బాహ్యబ్రహ్మము" అని చెప్పవచ్చును. బాహ్యము అనగా దేనిచేతను కప్పబడకుండా, దేనిచేతను మరుగు పడకుండా, తేట తెల్లముగా ఉన్నదానిని బాహ్యమని అంటారు. సూర్యుడు మేఘములచేత మరుగు పడగలడు. వాయువు

పర్వతము వలన ఆటంక పడగలదు. జీవుడు దేహము వలన మరుగు పడ్డాడు. పంచకోశములు ప్రాణము వలన మరుగు పడ్డాయి. ఈ విధముగా చిన్నది పెద్దదాని చేతనో లేక పెద్దది చిన్నదాని చేతనో మరుగుపడే అవకాశముంది. కాని బట్టబయలైన బ్రహ్మము మాత్రము దేనిచేతను మరుగు పడదు. అది బట్టబయలుగావుంది. అనగా బాహ్యముగానే వుంది. అందుచేత "బాహ్యబ్రహ్మము" అను సంస్కృత పదకలయిక సమంజసముగా వుంది. "బట్టబయలు" అను తెలుగు పదమే సంస్కృతములో "బాహ్యమ్" అయింది. అటువంటి బాహ్యబ్రహ్మమే స్థిరమైనది, శాశ్వతమైనది అనే నిశ్చయానికి రావడమే "బాహ్యబ్రహ్మేతి నిశ్చయం" అని చెప్పబడింది. దానిని ఏ విధముగా నిర్ణయించాలో అనుభావము కూడా దీనిలో చెప్పబడింది. ప్రణవ ఝాంకారమైన నాద బిందు కళలు అందులో వుండకూడదు. ఓం అను నాదములోనే బిందువు, కళ ఏర్పడి పంచభూత నిర్మాణానికి కారణమైంది. ఈ పంచభూతాలే జగత్ సృష్టి చేశాయి. జగత్ అశాశ్వతమైనపుడు ప్రణవము కూడా అశాశ్వతమే అవుతుంది. ఇటువంటి అశాశ్వతము బట్టబయలుకాదు.

ఇది నిరాకారము-పూర్ణము అని చెప్పబడింది. ఆకారము లేనిది సర్వ సంపూర్ణమై ఎట్లు నిండివుండ గలదు? ఈ రహస్యమే గురుగోప్యము. సూదిమొన మోపుటకు కూడా సందులేక సర్వత్రా ఉన్న ఈ సనాతనాచల పరిపూర్ణ పరబ్రహ్మము అవఙ్మానస గోచరముగా, ఆదిమధ్యాంతములు లేక వున్నందున అక్కడ-ఇక్కడ అను స్థానభేదము కానీ, అదిగో-ఇదిగో-అను నిర్ణయత్వముకానీ, లేనందున అదిపూర్ణమై వున్నదని చెప్పబడింది. ఇందులో పంచతన్మాత్ర సమితి లేనందున చేతితో తాకి గానీ, కనులతో చూచికానీ, వీనులతో విని కానీ, ఈ రూపరహితమైన బ్రహ్మమును తెలుసుకొనలేము.

నిత్యమైనది-సత్యమైనది-శాశ్వతమైనది అయిన ఈ బాహ్యబ్రహ్మము సర్వత్రా పూజ్యనీయము.

**శ్లో॥ మాయాతీతం పరం భవేద్యత్ తత్పరం పరమశ్శివమ్ ।**
**సర్వపరిపూర్ణం సత్యం బ్రహ్మ శివాదన్యం నకించనః ॥**

**అర్థము :** మాయాతీతం=మాయకు లోబడకుండా, పరం=పవిత్రమైనది. భవేత్=ఉన్నది. తత్=ఆయొక్క పరమశివం=పరబ్రహ్మమైన బట్టబయలు. సర్వ పరిపూర్ణం=అంతటా నిండియున్నది. సత్యం=నిజమైనది. బ్రహ్మం=బట్టబయలు. శివాదన్యం=పరిపూర్ణము కంటే వేరొకటి.నకించనః=ఎంతమాత్రము లేదు.

**తాత్పర్యము :** మాయా సంభరితమైన ఎరుక ప్రగతికి సంబంధము లేకుండా ఈ ఉత్త బట్టబయలైన బ్రహ్మము సర్వత్రా నిండివున్నది. అదియే పరమార్ధ భావమైన

పరమశ్శివము. దీనికంటే అన్యముగా వేరొకటి వుందని భావించకూడదు. ఇదే నిజమైనదని నిస్సందేహముగా ఉండవలెను.

**భావార్థము :** మాయకు అతీతంగా బట్టబయలైన బ్రహ్మము ఉన్నది. మాయ అన్నా-ఎరుక అన్నా ఒకటే ! ఒకప్పుడు ఉండి, ఇంకొకప్పుడు లేకుండా అయినదానికి "మాయ" అని అంటారు. ఈ దేహము కూడా అదేవిధముగా కొన్నాళ్ళు కనిపించి, అటుపైని కనిపించ కుండా అయిపోతుంది. దేహాన్ని నడిపించిన దేహికూడా ఎరుక స్వభావము వలన లేకుండా అయిపోతున్నాడు. అందువలన ఈ మాయామోహిత జగమంతా ఏదో ఒకప్పుడు మటుమాయమైపోతే, చలించకుండా ఉన్నదే అచల పరిపూర్ణము. అది ఎక్కడికీ పోదు, లేకుండా అయిపోదు. అందువలన అది శాశ్వతమైంది.

మాయలో కలిగిన సమస్తము మాయగానే భావించాలి. కలలో చూసిన వింతలు మెలుకువలో కనబడవు. మెలుకువలో చూసినవి కలలో కనబడవు. మెలుకువలో ఎరిగినది, కలలో ఎరిగినది జ్ఞాత ఒక్కడే! అయినా ఒక అవస్థలో చూసిన విషయాలు రెండవ అవస్థలోనికి తెచ్చుకొని అనుభవించలేక పోతున్నాడు. తనలో వున్న మాయా తెరలు తననే కప్పివేసినపుడు జగత్తుకువున్న మాయాగుణం జగదీశుడు కూడా తెలుసుకోలేడు. ఈ మాయను మాయగానే చూడాలి. అప్పుడే పరబ్రహ్మము పరమ శివమై-సత్యమై-సర్వపరిపూర్ణమై-బట్టబయలై భాసిల్లగలదు.

ఇటువంటి బ్రహ్మమునకు మించినది ఏదీలేదు. ఆ బ్రహ్మములో మాయ అనెడి ఎరుక లేనట్లే-భక్తుడు తానుకాని స్థితిని పొందినపుడు, బ్రహ్మభావము పొందుతూ తానులేని స్థాయికి చేరుకోగలడు.

## "అయం వ్యర్థ బాహ్యా కోఽపీ నభవతి"

(ఇంతవరకు చెప్పుకొని వచ్చిన బట్టబయలైన బ్రహ్మమును నిర్ధారణచేస్తూ-పన్నెండు అక్షరములు గల మంత్రముగా ప్రచారము లోనికి తెచ్చారు. ఇదే ద్వాదశాక్షరీ మహా మంత్రముగా అచలగురు భక్తులు వాడుతున్నారు.)

**అర్థము :** అయం=ఈ, వ్యర్థ=ఉత్త, బాహ్యా=బట్టబయలు, కో అపి=ఏమియు, నభవతి=లేదు.

**విశ్లేషణ :** ఈ ఉత్త బట్టబయలు ఏమి లేదు.

**తాత్పర్యము :** ఈ ఉత్త బట్టబయలులో ఎరుక సంభరితమైనది ఏమీ లేదు. అనగా శుద్ధ చైతన్య స్వరూపుడైన ఎరుక జగదాత్మలుగా మారి ప్రకృతీ పురుషులయ్యారు. అటువంటి శుద్ధచైతన్య స్వరూపమైనది ఏదీ లేకుండా, ఏదీ కాకుండా సనాతనముగా ఏది ఉన్నదో అదే బట్టబయలైన బ్రహ్మము.

**భావార్థము :** "అయం వ్యర్థ బాహ్యా కోపీ నభవతి" అనునది బ్రహ్మము గురించి నిర్ణయార్థముగా గ్రహించుటకు పన్నెండు అక్షరములతో సంస్కృత భాషలో మంత్రముగా

పెద్దలు నిర్ణయించారు. పలుకుటకు వీలుకానిది, తలపులకు అందనిది, పిలుపులకు లొంగనిది అయిన బ్రహ్మము గురించి తన శిష్యులకు చెప్పాలంటే, విశేషార్థము కలిగిన ఒక వాక్యముగా చెప్పక తప్పదు. ఆ వాక్యాన్ని అర్థవంతముగా వివరిస్తూ, అవగాహన కలుగజేయడానికి, అందులోని ప్రతిపదమునకు స్పష్టమైన భావము ఉన్నట్లు పన్నెండు అక్షరాలతో దీనిని పలికించారు. సాధారణ వాక్యముగా ఉంటే అలక్ష్యము ఏర్పడుతుందని, మంత్రమని నామమిడి "ద్వాదశాక్షరీ మహా మంత్రమని" ఉద్బోధించారు.

మంత్రము అనే దానికి కొన్ని అర్థాలున్నాయి.

1. **"మంత్రః వేద భేదే గుప్తవాదే మంత్రః" అన్నారు.**

అనగా : వేదమందు, గాయత్రాది భేదములందు, రహస్యముగా ఆలోచనలు చేయుటందు, విచారించేదే మంత్రము అని ఒకచోట చెప్పబడింది.

2. ఇంకోచోట **"మన్యత ఇతి మంత్రః"** అని చెప్పబడింది.

అనగా : ఏదైతే అంతరంగంలో మననం చేయబడుతుందో,దానినే మంత్రము అని చెప్పారు.

3. మరోచోట **"మంత్రో దేవాది సాధన ఇతిః"** అని చెప్పారు.

అనగా : దేవాదులను ఉపాసించుటకు ఏది ముఖ్య సాధనముగా ఉపయోగ పడునో, దానినే మంత్రము అని చెప్పారు.

దీని ఆధారముగా చూస్తే ఈ ద్వాదశాక్షరిని మంత్రముగా చెప్పుటకు చెల్లదు. వేదాలలో లేనిది, గాయత్రి కానిది, అంతరంగంలో మననంచేసి సాధించుటకు వీలుపడనిది, ఉపాసనల ద్వారా లోబడనిది "మంత్రము" అని ఎందుకు చెప్పబడిందో మన పెద్దలే మరల వివరణ ఇచ్చారు.

**శ్లో॥ యస్య భవేత్ సాధనస్య మననేన నిరంతరమ్ ।**
**తరో జన్మసాఫల్యస్య తద్ధి మంత్ర ఇతీరితః ॥**

అనగా : ఏ మార్గము వలన జన్మసాఫల్యము సిద్ధిస్తుందో, దానిని మంత్రముగా భావించి ఎల్లప్పుడు మననము చేయవచ్చును. అది సాధన కాని సాఫల్యము.

కావున దీనిని మంత్ర తంత్రములకు ఉపయోగించని మహామంత్రమని అత్యున్నత స్థానము కల్పించారు. అంతే కాని మంత్ర ఫలసిద్ధిని ఆశించకూడదు. మంత్రమనే పూజ్యభావము కలిగివుండాలి.

మంత్రము కాకుండా "మహావాక్యము" గా దీనిని ఉంచాలంటే-మహావాక్యములు నాలుగు హైందవ మతోద్ధారకులు యింతకుముందే చెప్పారు. అవి : 1. అహంబ్రహ్మాస్మి = అనగా నేనే బ్రహ్మమునై వున్నాను. 2. ప్రజ్ఞానం బ్రహ్మ= ప్రజ్ఞానమనే తెలివియే బ్రహ్మమై వున్నది. 3. అయమాత్మా బ్రహ్మ = ఈ ఆత్మయే బ్రహ్మమై వున్నది. 4. తత్త్వమసి = అదియే బ్రహ్మమైవున్నది. అంటూ వేదసారాంశమంతా నాలుగు ముక్కల్లో చెప్పారు. ఇక్కడ వేదముల కోసం చెప్పడం, వాటి వివరణ కొద్దిగా యివ్వవలసివుంది. దానిని అప్రస్తుతంగా తీసుకొనరని మనవి.

వేదములు నాలుగు అని విభజించారు. 1. ఋగ్వేదము, 2. యజుర్వేదము, 3. సామవేదము. 4. అధర్వణ వేదము అని విభజించారు. వేద్=అనగా చెప్పుట అని అర్థము. ఆదికాలంలో మహాత్ములైన మహర్షులచే చెప్పబడిన విషయాలన్నీ ప్రోదిచేసి, "వేదములు" అని ప్రచారం లోనికి తెచ్చారు. ఇవి ఎప్పుడుఎవరిచేత చెప్పబడినవో అని నిర్ధారణ చేయలేని కాలమందు ఉద్బోధించారు. ఇవి కేవలం హైందవమతం కోసం దైవభావాన్ని ఉద్బోధించడమే కాకుండా, ఈదేశంలో నివసించేవారి జీవన సరళి, జీవన విధానం, జీవితేచ్ఛ వ్రాయబడివుంది. ఇవి ఋక్కులుగాను, సర్గలు గాను, తుదకు ఉపనిషత్తులు గాను ప్రచారంలోనికి వచ్చి, శ్రుతి-స్మృతులుగా రూపు దిద్దుకున్నాయి. మానవాళికి కావలసిన జీవిత లక్ష్యమంతా ఇందులో పొందుపరచబడ్డాయి. అందుకే ఇవి హిందువులకు, అనగా ఈ హిందూదేశంలో నివసించే ప్రతిపౌరునకూ ఆరాధ్యనీయంగా అనన్య ప్రాచుర్యం పొందాయి.

అనంతరం కాలమాన పరిస్థితుల వలన ద్రావిడులు ఆర్యులు - తురుష్కులు -ముష్కరులు మొదలైన బలదర్ప రాజ్య కాంక్షాధీశుల వలన హైందవ సంస్కృతితోబాటు, వేదవాఙ్మయం కూడా క్షీణదశకు వచ్చింది. ఆ కాలంలో ఒకరి నొకరు దోచుక తినడమే ప్రధానాంశము. బలముంటేనే బ్రతకాలి అనే స్వార్థజీవితంలో అనేక యుద్ధాలు జరిగి ఒకరి సంస్కృతిని యింకొకరు నాశనం చేసుకున్నారు. అంతలో క్రీస్తుపూర్వము బౌద్ధమతము స్వీకరించిన అశోకచక్రవర్తి, తదనంతరం వచ్చిన కనిష్కుడు ఈ దేశంలో బౌద్ధమతాన్ని బాగా వ్యాపింపజేశారు. "రాజులు తలచుకొంటే కొదువేముంది" అన్నట్లు ఈ నూతన మతం వ్యాపించి, వేద సూత్రాలను అణగద్రొక్కింది. అప్పుడే పాషండ మతాలు కూడా వ్యాపించి జనబాహుళ్యములో అనాగరిక ఆచారాలు కూడా తెచ్చిపెట్టింది.

అటువంటి మధ్యకాలంలో శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు, వల్లభాచార్యులు వంటి మేధావులు బయలుదేరి, బౌద్ధమతం హిందూ దేశంలో ప్రాచుర్యం పొందకుండా అడ్డుకొని, వేదవాఙ్మయంవైన బ్రహ్మసూత్రాలు, గీత,

ఉపనిత్తుల ఆధారంతో మతప్రచారం గావించి హైందవ మతాన్ని పునఃస్థాపన చేశారు. ఈ మూడింటిని "ప్రస్తాన త్రయ"మంటారు.

అప్పట్లో హిందూమత ప్రచారం చేయడాని అందరికీ అధికారముండేదికాదు. వేద సంపుటిమీద పట్టువుండి, ప్రస్తాన త్రయములో ఏదో ఒకదానిని తీసుకొని "భాష్యం" వ్రాసి, (విశ్లేషణ) మత పీఠాధిపతులను తృప్తిపరచితేనే, వారికి ప్రచారం చేయడానికి అధికారముండేది. వారిని నిష్ణాతులుగా గుర్తించడానికి "విజయ పతాకము" యిచ్చేవారు. ఈ మతప్రచారకులు వ్రాసిన, గీతాభాష్యం -శ్రీభాష్యం-సుధాభాష్యం వలన హిందూ మతములో అనేక శాఖలు ఏర్పడినప్పటికీ- ఆత్మ-పరమాత్మల రహస్యములు పరిశోధించి, సృష్టిరహస్యము కనుగొన్నారు. తుదకు "బ్రహ్మసత్యం-జగన్మిధ్య" అనే బ్రహ్మతత్వము శాశ్వతమని, జగత్తు అశాశ్వతమని చెప్పారు. జీవేశ్వరులను విడగొట్టారు. మళ్ళీకలిపారు. సత్తు చిత్తులు వేరన్నారు. మరల రెండూ ఒకటే అన్నారు. ఈ విధమైన విభిన్న భావాలు వారిలో నెలకొన్నపుడు, వాటిని బలపరచే ఆధారము కొరకు ఈ ప్రస్తాన త్రయమునే ఉదహరణగా తీసుకొని, అందులోని భావాలు వారికి అనుకూలంగా మలచుకొన్నారు. ప్రజలు కూడా వారి వాదనా పటిమకు ముగ్ధులై-అంగీకరించారు.

ఈ మతోద్ధారకుల వల్లనే వేదసంపుటిలోని మూలభావం నాలుగు వాక్యాలలో చెప్పబడ్డాయి. ఇంత విస్తృతమైన వేదాలు ఈ నాలుగు వాక్యాలే చెప్పాయా? అని సందేహించ నక్కరలేదు. వేదములలో అనేక అంశములు వున్నప్పటికీ - ఆధ్యాత్మికముగా దైవపరిశోధన చేయగా వారికి గోచరించినది "ఆత్మ" అనే అగమ్యగోచర పదార్ధము. వారి అంతర్మదనములో కూడా అదే సాక్షాత్కరించింది. దానిని నిలదీసి నిగ్గుతేల్చేసరికి "పరమాత్మ". అనేది స్పష్టమైంది. ఇక ఈరెండు విషయాలే జీవిత పరమార్ధమని, జనన మరణ రహస్యము కోసము, జగన్నిర్మాణము కోసమూ ఈ రెండింటి మీదనే ప్రయోగ పరిశోధనలు చేస్తూ-వేదాల్లోని యితర విషయాలైన జీవన విధానము, జన సంస్కృతి విడచిపెట్టారు. అంతేకాని ఈ నాలుగు వాక్యాలకు సంబంధించిన విషయాలు మాత్రమే ఉన్నావని భ్రమపడనవసరం లేదు.

వారు చెప్పినట్లుగా "నేనే బ్రహ్మమునై వున్నాను" అను దానికి "నేను అనే గుర్తు ఎరిగే తెలివియే బ్రహ్మమై వున్నది "అని అర్ధము. ఈ తెలివినే "ఆత్మ" అని పేరుపెట్టారు. ఆత్మ బ్రహ్మము కాదు అని అచలగురు భక్తులకు తెలుసును. ఆత్మ ఎరుక! అత్మకు ఆధారమైన పరమాత్మ శుద్ధఎరుక ! అదే విధముగా సర్వము గుర్తించే అత్మయే బ్రహ్మమని, ప్రజ్ఞానాత్మునైన శుద్ధ చైతన్యమే బ్రహ్మమని, జ్ఞానమే బ్రహ్మమని విడదీసి చెప్పినప్పటికీ-ఎరుక సంచలితమైన "మాయ" నే బ్రహ్మమని చెప్పి-వాటికి

**"మహావాక్యము"** లని ప్రచారం గావించారు. ఈ వాక్యములన్నీ "ఎరుక"కు సంబంధించినవైనందున ఈ మహా వాక్యములతో "ద్వాదశి"ని ముడిపెట్టలేదు.

మంత్రము కాని మంత్రముగాను - వాక్యముకాని వాక్యముగాను అచల గురు భక్తులు గుర్తించినపుడే దాని నిజభావము దృఢీకరణ కాగలదు.

దీనికి మంత్రార్థముగా మరల పన్నెండు అక్షరములతో **"ఈ ఉత్త బట్టబయల లేమియు లేదు"** అని తేట తెల్లముగా చెప్పబడింది. ఇక మంత్రభావములో బట్ట బయలులో ఎరుక ప్రభావమైన జగదాత్మలు లేనే లేవని రూఢి పరచుకోవాలి. అందుకోసము షోడశాక్షరీ మంత్రభావమైన మూలములేక గుర్తెరుగుచున్నదేదో, దాని రహస్యమంతా గురుముఖమున ఎరిగి, మూలము లేకపోయినప్పటికీ గుర్తెరుగుచున్నదానిని "గుర్తురహితం" గావించి, లేని స్థితి పొందాలి. ఇక శేషించిన శుద్ధ ఎరుకను పంచదశివలన భ్రమరాహిత్యము చేసుకొని, స్వప్నతుల్యముగా కర్తృత్వ రాహిత్యములో, సర్వము సద్గురార్పణ చేసినపుడు ద్వాదశి యొక్క నిజభావము ఎరిగిన వారుకాగలరు.

నేను అనునది అశాశ్వతము. బయలు శాశ్వతమైనది. కావున బయలును నేనుతో కనుగొనలేము. బయలుభావం దృఢపడుట కోసం ముందుభాగంలో చాలా విషయాలు చర్చించివున్నాము. గురుభక్తులు ఈ సత్యాన్ని గ్రహించి బ్రహ్మభావముతో - సద్గురుధ్యానములో - తనువెరుకలు లేని స్థితికి పోయి, నిస్తరంగ సముద్రమువలె నిరామయులుగా వుండవలెను.

నేటి అచలగురు భక్తసమాజాల్లో ఈ ద్వాదశీ మహామంత్రాన్ని మూడు విధాలుగా ప్రాచుర్యము పొందించారు. కొందరు **"అయం వ్యర్థ బాహ్యా కోపీ నభవతి"** అని వాడితే, మరికొందరు **"ఏ తన్మిథ్య శుద్ధ వియత్కించన్నాస్తి"** అని వాడుతున్నారు. ఇంకా కొంతమంది **"అభావ శివం అశివం నవిష్యతే"** అని వాడుతున్నారు. ఈ విధంగా మంత్రాలు విభేదించినప్పటికీ, మంత్రార్థమైన **"ఈ ఉత్త బట్టబయ లేమియు లేదు"** అనేది మాత్రం అందరూ సమానంగా వాడుతున్నారు. ఈ మంత్రార్థము మీదనే శివరామ దీక్షితులు "దీక్షితీయం" వ్రాసి నట్లుగా కనబడుతుంది. అందుకే గాబోలు యీ మంత్రార్థము రూపాంతరం పొందలేదు. అయితే ఈ మంత్ర సహకారంతో ఎవరైతే శిష్యుని యొక్క ఎరుక భ్రమలు తొలగించి, అశాశ్వతమైనది "షోడశాక్షరి" అని దృఢ నిశ్చయం కలిగిస్తారో, వారికి యీ మంత్రభేదములు స్ఫురణకు రావు.

ఈ ద్వాదశిని పన్నెండు అక్షరములకే పరిమితం చెయ్యడానికి కూడా మనపెద్దలు కొంత వివరణ ఇచ్చారు. బోధించడానికి అనువుగా ఈ జగత్తుని అష్టదిక్కులుగాను (ఎనిమిది) పైన-క్రింద(రెండు) ఆవరణము కలిగియున్న ఎరుకకు లోపల - వెలుపల

(రెండు) నిండియున్న బ్రహ్మమును పన్నెండు దృక్కోణములని, పన్నెండు అక్షరాలకు ప్రాధాన్య మిచ్చారు. అదేవిధముగా షోడశీ మహా మంత్రము పదహారు అక్షరాలతో నిర్మించడానికి కూడా కారణముంది. షోడశి కళలతోనే ఈ ఎరుక పుట్టి పెరుగుతుంది. మూలము లేకపోయినా పదహారు కళలతో విరాజిల్లు చున్నందుకు ఈ ఎరుక ఉద్బోధన కోసము పదహారు అక్షరాలుతో షోడశీ మహామంత్రము ఏర్పరచినట్లు కనబడుతుంది.

పదహారు వన్నెల చిన్మయాకారుడు స్వయంభవుడిగా శుద్ధ చైతన్య స్వరూపముగా మొట్టమొదట తనకు తానుగా వచ్చి ఈ అండ పిండ బ్రహ్మాండములు సృష్టించాడు. అటువంటి శుద్ధ చైతన్యమే "జ్ఞానశక్తి"గా విరాజిల్లింది. అందులో సంకల్పము కలిగి "ఇచ్ఛాశక్తి" అయింది. ఈ శక్తిద్వయము రూపాలు సృష్టించడములో "క్రియాశక్తి" గా పరిణమించింది. అటువంటి శక్తి త్రయము కలగడానికి "జ్ఞానమే" మూలము కాబట్టి, మూలము నిర్మూలించాలంటే జ్ఞానమును నిరసించాలి. ఈ పదహారు వన్నెల చైతన్యమాత్రునికి ఆధారమైన జ్ఞానమును తొలగిస్తే-మిగతాది అంతా మిథ్యా స్వరూపముగా-ఉండీ లేనిదిగా, లేకనే ఉన్నట్లు భ్రమింపజేసే స్వప్నతుల్యముగా మిగిలిపోతుంది, కాబట్టి షోడశి కళలలో జ్ఞానమును విడదీసి-"పంచదాశాక్షరి" అయిన పదిహేను మిథ్యాస్వరూపమై స్వప్న జగత్తుగా, "పంచదశాక్షరీ మహామంత్రము"గా ప్రచారము లోనికి తెచ్చారు.

ఇంతటి విశిష్ఠ భావము కలిగియున్న ఈ మూడు మంత్రాలు అచలగురు సంప్రదాయకుల విజ్ఞాన నిధిగా గుర్తించి, పవిత్ర భావముతో మనం చేసి, మంత్రము మంత్రార్థము, మంత్రభావము, మంత్రరహస్యము సద్గురు ప్రోక్తముగా యెరిగి జన్మరాహిత్య మార్గము సులభతరం చేసుకోవడం ఉత్తమోత్తముల లక్ష్యము !

**మరల అనంతోపనిషత్తు లోనికి వెళ్దాం.**

**శ్లో॥ నిరాభాసం నిరాధారం స్వప్రకాశ వివర్జితం ।**
**భ్రాంతి జ్ఞానం పరిత్యజ్య సర్వం నాస్తీతి నిశ్చితం ॥**

**అర్థము :** నిరాభాసం=మాటలకు అందనిది. నిరాధారం=ఎటువంటి ఆధారము లేనిది. స్వప్రకాశం=తనయొక్క తేజస్సు. వివర్జితం=విడువ వలెను. భాంత్రిజ్ఞానం=భ్రమ వలన కలిగిన అనుభవము. పరిత్యజ్య=విడువ వలెను. సర్వం నాస్తీతి=ఏమియు లేదను. నిశ్చితం=నిజముగా నమ్మవలెను.

**తాత్పర్యము :** పరిపూర్ణ పరబ్రహ్మము మాట్లాడదు. దానికి ఇంకొక ఆధారము లేదు. ప్రకాశము అంతకంటే లేదు. భ్రమ చెందడం కాని, వేరొకదానిని గుర్తించే జ్ఞానము కాని లేదు. ఇటువంటివి ఏవీ లేనిదే బట్టబయలైన బ్రహ్మమని నిర్ధారణ చేసుకో వలెను.

**భావార్థము :** ఎరుక చిన్నెలు లేని బ్రహ్మము మాట్లాడగలదా? లేదు. మాటలతో చెప్పగలమా? లేదు. మాటలకు లొంగ గలదా? లేదు. అటువంటి బ్రహ్మము సర్వము నిండి యున్నదంటే-ఎందులో నిండియున్నదని చెప్పగలము? నిండివుండడానికి యింకొకటి ఆధారమైవుండాలి. చెరువు నీళ్ళతో నిండివున్నదంటే-దానికి మడుగు-గట్లు ఆధారమైవున్నవి. అదే విధముగా బయలు నిండివుండడానికి ఆధారముందా? అని ప్రశ్నించు కుంటే బయలుకు బయలే సాటి గాని, దానికి ఇంకొకటి ఆధారము లేదు. అది బట్టబయలు! దీనికి ముందు ఏదీలేదు. అందుచేత ఇంకొకటి దీనికి ఆధారం కాజాలదు. ఆ పరబ్రహ్మము ప్రకాశవంతమైన వెలుగు గాని-చీకటిగాని కాదు-భ్రమ-భ్రాంతి అనెడి మాయోపాధి లేనిది, మాయకు లొంగనిది అయిన బట్టబయలందు ఎరుక ప్రభావము ఏమాత్రము లేదని నిజముగా నమ్మినవారే పరిపూర్ణ భావజ్ఞులు.

**శ్లో॥ ద్రష్టా దృక్ జగత్సర్వం సంభవం నాస్తీతి స్సర్వదా ।**
**మర్కట శృంగవద్భాతి సత్యం సత్యం నసంశయః ।**

**అర్థము :** ద్రష్ట=అధిష్టానమైన ఎరుక స్వరూపము. దృక్కు=చూచుట. జగత్=దృశ్యము. సంభవం=కలుగుట. నాస్తీతి=లేనిదై యున్నది. మర్కటము=కోతి. శృంగము=కొమ్ములు. భాతి=వలె. సత్యం=నిజమైనది.

**తాత్పర్యము :** పరిపూర్ణ పరబ్రహ్మములో చూచేది-చూచునది-చూడబడేది ఎప్పుడూ లేదు. కోతికి కొమ్ములు ఏవిధంగా ఉండవో ఆవిధముగా పరిపూర్ణములో ఎరుక ఉండనే వుండదు.

**భావార్థము :** సర్వమును గుర్తించి వాక్కుతో చెప్పుతూ అనుభవ స్థితిని పొందుతున్న "శుద్ధ జ్ఞానము" నే ద్రష్ట అని చెప్పుదురు. అటువంటి ద్రష్ట ఈ దేహానికి అధిష్ఠాన ప్రభువై సహస్రార కమలమునందు అణుస్వరూపముతో, తేజోమయునిగా వెలుగొందుతున్నాడు. అతడే కుండలీనాథుడు ! అదే శుద్ధ చైతన్య బిందు స్వరూపము ! అదే మాయోపాధికి మూలకేంద్రము ! అటువంటి ద్రష్ట దృక్కు అనగా చూచుట ద్వారా ఎదురుగా వున్న దృశ్యమును గ్రహిస్తున్నాడు. ఈ ద్రష్టా - దృక్కు - దృశ్యములే జాతృ జ్ఞాన జ్ఞేయములుగా క్రియా రూపము ధరించాయి. ఈ త్రిపుటి వల్లనే సమస్త జగత్తును చూడగలుగు తున్నాము. చూచేది - అనుభవించేది కూడా యిదే ! అంతర్ముఖముగా వెళ్ళి హృదయాంతరాళాలు శోధించినది కూడా యిదే ! జాగ్రత్త- స్వప్న-సుషుప్తి-అను మూడు అవస్థలు సృష్టించి, వాటిని అనుభవించేది కూడా యిదే! ఇదే మూల దుంప-మాయలమారి ఎరుక !

ఇది "సంభవం నాస్తీతి స్సర్వదా" అని దీని ఉనికి చెప్పారు. అంటే "కలుగుతుంది, మరల లేకుండా అయిపోతుంది" అని దాని ఉనికి చెప్పారు. అటువంటి అనిశ్చితమైనది బ్రహ్మములో ఉన్నదని చెప్పితే, ఆవాక్యము నిలబడగలదా? అందుకే ఉదహారణగా కోతికి కొమ్ములున్నవంటే ఏ విధంగా నమ్మరో, అదే విధముగా బ్రహ్మమందు ఈ త్రిపుటి ఉన్నదంటే నమ్మకూడదని వక్కాణించారు.

**శ్లో॥ మాయా కార్యాదికం నాస్తి భయ భ్రమ స్సదా నహి ।**
**బ్రహ్మ స్పృహ భ్రమోనాస్తి వంధ్యాశూను రివాపిచ ॥**

**అర్థము :** మాయ=ఎరుక. కార్యాదికం=కార్యము మొదలగున. నాస్తి = లేదు. బ్రహ్మ స్పృహ=బ్రహ్మజ్ఞానము. భ్రమోనాస్తి=భ్రమవుండదు. వంధ్య=గొడ్రాలు. శూను=బిడ్డదు. అపి=అయివున్నది.

**తాత్పర్యము :** ఎవరైతే ఎరుకచే కలుగుతున్న సమస్త కార్యములకు భ్రమించరో, వారికి జనన మరణముల భయము లేదు. ఎట్లనగా గొడ్రాలికి బిడ్డదు లేనట్లు, ఎల్లప్పుడు బ్రహ్మభావము కలిగియున్నవారికి భ్రమ దగ్గరకు చేరనే చేరదు.

**భావార్థము :** ఎరుక ప్రభావమంతా మాయ అనెడి మోహములో పడవేయడమే! ప్రకృతీ బద్ధుడైన మానవుడు ఆ మోహమునకు లొంగిపోవడము సహజమే! అందువలన జనన మరణాలు అనే భయము కలిగివున్నాడు. జగత్తు అసత్యమైనది కాబట్టి దానికి "మాయ" అన్నారు. మాయ ఎప్పుడూ పరబ్రహ్మమును కనుగొనలేదు. అందువలన మాయలో పుట్టి-మాయలో పెరిగి-మాయలోనే నశించి పోయే మానవుడు, మాయాతీతమైన బ్రహ్మమును దర్శించలేక భయమునకు-భ్రమకు లోబడిపోతున్నాడు. సద్గురు కృపవలన మాయకు అతీతమైన బ్రహ్మభావము తన అంతరంగంలో నిలుపుకొని. బ్రహ్మస్పృహ నిత్యము కలిగియున్న వారికి భ్రమ అనేది పుట్టనే పుట్టదు. గొడ్రాలికి బిడ్డదు ఏవిధంగా ఉండదో, అదేవిధముగా బ్రహ్మస్పృహ వున్నవారికి భ్రాంతి ఉండదు.

భ్రాంతిని తొలగించుకొని బ్రహ్మభావము నింపుకోవాలంటే, అది అంత తేలికైన పనికాదు. భ్రాంతి అనేది ఎక్కడ పుట్టుతుందో, ఆ ద్రష్టా దృక్కు దృశ్యముల యొక్క మూలరహస్యములు కనుగొనాలి. ఆ మూడింటిని సంధాన పరచే జ్ఞాతకు ఉపాధుల లేకుండా చేయాలి. అప్పుడు ఏమీకాని, ఏమీలేని స్థితిని బిందు స్థానములో భద్రపరచి నట్లయిన బ్రహ్మస్పృహ నిశ్చలంగా ఉంటుంది. అటువంటి స్పృహలో ఉన్నప్పుడు ఎరుక భ్రమలు దగ్గరకు రావు. దీని ఆధారముతో చివరి ఘట్టముగా ఆ స్పృహను కలిగియున్న శుద్ధ ఎరుకను కూడా నిర్మూలించినపుడు జగదాతీతుడు కాగలడు. ఇదంతా తనకు తాను చేసుకోవలసిన చర్య కాదు. ఇందులోని మూలరహస్యాలు అచలగురువుల

చెంత చేరి గురుప్రోక్తముగా మూలప్రకృతిని ఛేదించి, విముక్తి పొందవలసినదే కాని తనకుతానుగా ఎవరూ ప్రకృతిని ఛేదించలేరు.

**అనంతోపనిషత్తులో "బ్రహ్మమందు జగత్తు లేనేలేదు" అని దృఢపడదానికి కొన్ని ఉపమానములిచ్చాడు. ఇక్కడినుంచి వాటికి సూక్ష్మంగా భావార్థమిస్తున్నాను.**

**1. మరుమరీచిక జలే కుంభే పూర్ణమేవా జగద్భవేత్.**

భావము : తీవ్రమైన ఎండలో మరుభూములందు దూరంగా చూస్తే నీరు వున్నట్లుగా కనబడుతుంది. వాటినే ఎండమావులంటారు. ఆ ఎండమావులందు నీరు లేకపోయినప్పటికీ–నీరు వున్నట్లు ఏ విధంగా కనబడుతుందో అదేవిధంగా పరిపూర్ణమందు (బ్రహ్మమందు) ఈ ఎరుక జగత్తు లేనప్పటికీ, ఉన్నట్లుగా తోపించబడుతుంది. అందువలన ఎండమావులందు నీరు ఉంటే బ్రహ్మమందు జగత్తు ఉన్నదని భావించవచ్చును. – **మిథ్య.**

**2. క్షీరపానేన సర్పస్య విషం నశ్యే జ్జగద్భవేత్.**

భావము : పాలుత్రాగిన పాము విషం కక్కకుండా ఉన్నట్లయితే బ్రహ్మమందు జగత్తు ఉన్నదని భావించవచ్చును. – **మిథ్య.**

**3. తమః ప్రకాశమానేన భాసతే త్వస్థితే జగత్.**

భావము : చీకటిలోన వెలుగు ఉన్నట్లయితే బ్రహ్మమందు జగత్తు ఉన్నదని భావించవచ్చును – **మిథ్య.**

4. హిమం సూర్యకరేవాస్తి జగత్సత్యం భవతి.

భావము : సూర్య కిరణములలో కూడా మంచుగడ్డ ఉండగలిగితే బ్రహ్మమందు జగత్తు ఉండగలదు – మిథ్య.

5. మహిషే గోరూప వద్భాతి జగత్సత్యం భవేత్.

భావము : దున్నపోతు ఆవురూపములో ఉన్నట్లయితే ఈ జగత్తు బ్రహ్మములో ఉన్నదని చెప్పవచ్చును. – మిథ్య.

6. అగ్నిస్పర్శా జ్జలపిండమ్ భవేత్సత్యం జగతి.

భావము : అగ్నియొక్క వేడి తాకినచో మంచుగడ్డ కరిగిపోకుండా ఉండగలిగితే బ్రహ్మ మందుజగత్తు ఉండగలదు – **మిథ్య.**

**7. పవనో స్త్రైణ భిద్యతే జగత్సత్యం భవతి.**

భావము : గాలివలన పర్వతం కూలిపోతే బ్రహ్మమందు ఈ జగత్తు ఉండగలదు.
**- మిథ్య.**

**8. పర్వతేపి భవేత్పత్రం జగత్సత్యం భవతి.**

భావము : ఒక ఆకుమీద ఒక పర్వతం నిలబెట్ట గలిగితే బ్రహ్మమందు జగత్తు ఉండగలదు.
**- మిథ్య.**

**9. ఖరశృంగేణ మహిషో మృతశ్చే జగత స్థితి.**

భావము : గాడిదకు కొమ్ములున్నవని, ఆ కొమ్ములతో పొడవగా దున్నపోతు చనిపోయిందని ఎవరైనా చెప్పగా, దానిని నమ్మినట్లయితే బ్రహ్మమందు జగత్తుఉన్నట్లుగా భావించవచ్చును. - **మిథ్య.**

**భావార్థము :** ఈ తొమ్మిది వాక్యములు మిథ్యాభావమును బలపరచే ఉపమాన వాక్యములు. అసంభవమైన మాటలు వినేటప్పుడు అదంతా దబ్బర వాక్యాలని ఏవిధముగా కొట్టిపారవేస్తామో, అదేవిధముగా బ్రహ్మభావమెరిగిన బ్రహ్మవేత్త యీ ఎరుక ప్రపంచము బ్రహ్మములో లేనేలేదని దృఢపరచుకొని, జగత్తు ఉన్నదని-దానికి క్షయవృద్ధులు కూడా ఉన్నవని చెప్పిన మాటలు నమ్మరు. ఏకైక సత్యమైన బ్రహ్మమే వారి భావన ! మిథ్యా జగత్తు వారి నిరసన కార్యము ! తనకు ఆ భావస్పందన కలింగించిన గురుదేవులు నిత్య ఆరాధనా దైవము !!

మరల అనంత భావార్థములోనికి వెల్దాం.

**శ్లో॥ ద్రష్ట ప్రపంచ మిత్యుక్తం మూఢ ఏవ నసంశయః ।**
**శుక్తి రజిత వద్భాతి యథా రజ్జౌహి సర్పవత్ ॥**

**అర్థము :** ద్రష్ట ప్రపంచం=ఎరుక మయమైన జగత్తు. ఇతి+ఉక్తం=అది ఉన్నదని. మూఢ=మూర్ఖత్వము. ఏవ=దానిని. నసంశయః=సందేహం లేకుండా. శుక్తి=ముత్యపు చిప్ప. రజితం=వెండి. భాతి=వలె. రజ్జువు=త్రాడు. సర్పవత్=పామువలె.

**తాత్పర్యము :** తనకు తానై వచ్చిన అవ్యక్తము, మహదహంకారము, మూలప్రకృతి

అనబడు ఎరుకమయమైన జగత్తు ఉన్నదని భావించుట కేవలం అజ్ఞానమే! ముత్యపు చిప్పయందు వెండి వున్నట్లు, త్రాడుయందు పామువున్నట్లు భ్రమించుటే అగును.

**భావార్థము :** వేదాంత బోధలో రెండు వాదములున్నాయి. 1. మిథ్యా వాదము 2. భౌతిక వాదము. మిథ్యా వాదములో లేనిది లేనట్లు తెలుపుతూ లేక చేయడం. ఇక రెండవ వాదమైన భౌతిక వాదములో స్థూలాంశాన్ని విడగొట్టి సూక్ష్మాంశము చేసి, తుదకు దానిని లేనిదానిగా చేయడం రెండవ మార్గము. ఈ రెండు మార్గాల గమ్యస్థానము ఒకటే అయినప్పటికీ, అనుభవస్థితి, దాని బోధనా పద్ధతులూ వేర్వేరుగా ఉంటాయి. అది భావుకుని మానస స్థితిపైన, అవగాహనపైన ఆధారపడి వుంటాయి.

అయితే అనంతోపనిషత్తులో మొదటిదైన మిథ్యావాదమే కనబడుతున్నందున, లేనిది లేనట్లుగాను-ఉన్నది ఉన్నట్లుగాను చెప్పుకోవాలి. బ్రహ్మమునందు ఎరుక లేనే లేదని చెప్పబడినందున ఈ శ్లోకములో జగత్తునకు "ద్రష్టప్రపంచం" అని ఉల్లేఖించారు. అనగా ఎరుకతో కూడిన ప్రపంచం అని అర్థం! ఇక ఎరుకే లేనపుడు ప్రపంచం కూడా లేనేలేదని భావము. ఒకవేళ ఎరుక ప్రపంచం ఉన్నదని భావిస్తే అది అజ్ఞానమే అవుతుంది. అది ఎలా అంటే - ముత్యపు చిప్ప వెండిగా కనిపించి నప్పటికి అందులో వెండిలేదు. అదేవిధముగా మసక చీకటిలో ఒక త్రాడును చూసి పాము అనుకున్నప్పటికీ అదిపాము కాదు. అది చూడగానే పాము అనే ఒక స్వరూపము మన మనోఫలకంపై ఏర్పడిపోతుంది. అది చుట్టగా చుట్టుకొని ఉన్నట్లు, భూమిమీద పడివున్నట్లు ఒక ఆకారం మనస్సులో ఏర్పడి "అమ్మో పాము" అని బిగ్గరగా అరుస్తాము. నిజంగా ఆలోచిస్తే, ఆ త్రాడులో పాములేదుకదా, తన మనస్సులో ఏర్పడిన పాము ఆకారాన్ని మనోఫలకం మీద ఎలా పడింది? అని ఆలోచిస్తే అది మన సంకల్పమే కాని మరేదీ కాదు! దీనినే "అధ్యారోపవాదము" అని వేదాంత పరిభాషలో అంటారు. అనగా "ఉన్నదానిలో లేని ఆకారం చూడడం" అని అర్థము. త్రాడుని త్రాడుగా చూడకుండా అందులో పాముని ఎలా సృష్టించుకున్నామో, ఆదేవిధముగా బ్రహ్మమును బట్టబయలుగా భావించకుండా, అందులో ఈ ఎరుక ప్రపంచమున్నదని భావించడం కేవలం భ్రమతో కూడిన అజ్ఞానమే అని నమ్మవలెను.

**శ్లో॥ తథా భాసతి సర్వత్ర సర్వం శశి విషాణవత్ ।**
**దృశ్యం దృక్ ద్రష్టా సదా త్యక్త్వా తద్భాసనా సహ ॥**

**అర్థము :** తథా భాసతి=అదేవిధముగా ఉన్నది. సర్వత్ర సర్వం=సర్వకాల సర్వావస్థలయందు. శశివిషాణం=కుందేటి కొమ్ము. దృశ్యం దృక్ ద్రష్ట=చూచేది. చూడబడేది, చూచినది. త్యక్త్వా=విడువ వలెను. తద్భాసన=దాని ఉనికిని.

**తాత్పర్యము :** కుందేటికి కొమ్ములున్నవంటే ఏవిధంగా నమ్మజాలమో, అదే విధముగా బ్రహ్మమందు సర్వకాల సర్వావస్థలలో కూడా ఏమీ లేదని నమ్మవలెను. అందువలన ద్రష్ట-దృక్కు-దృశ్యములు-వాటి ఉనికిని కూడా ఎల్లప్పుడు నిరసించి వున్నవారే బ్రహ్మజ్ఞానులు కాగలరు.

**భావార్థము :** పై శ్లోకములో చెప్పిన అధ్యారోపవాదమే ఇందులో మరల చెప్పబడింది. నిజంగా కుందేటికి కొమ్ములుండవు. దాని చెవులును చూసి కొమ్ములున్నవని భావించితే అది అధ్యారోపవాదమే అవుతుంది. లేని కొమ్ములును తన మనస్సులో సృష్టించుకొని భ్రమ పడినట్లుగా ఈ లేని జగత్తును బ్రహ్మమందు ఉన్నట్లుగా ఆరోపించు కుంటున్నాము. ద్రష్ట అనే "జ్ఞాత" వలన "దృక్కు" అనే చూపుద్వారా "దృశ్యము" అనే జగత్తుని మన మనో ఫలకముపై నిర్మించుకొంటున్నాము. ఈ ద్రష్టా దృక్కు దృశ్యములు నిరసించినట్లయితే, మనస్సులో ఏర్పడే జగత్తే ఉండదు కదా! అందువలన ఈ త్రిపుటి సంభరితమైన జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయములు కూడా మనము కల్పించుకున్నవే అని ఎరుగవలెను. ఈ త్రిపుటిని నిరసించే బ్రహ్మజ్ఞానికి ఏమీలేని-ఏమీ కాని-ఈ ఉత్త బట్టబయలు తప్ప అన్యమేమీ లేదని దీని భావము.

## శ్లో॥ తదేవ నాస్తి చాప్యాత్మా దేహ ప్రాణాది సంజ్ఞకమ్ ।
## నాస్తి సర్వదృశ్యం సత్యం బాహ్యబ్రహ్మేతి నిశ్చయమ్ ॥

**అర్థము :** తత్+ఏవ=అదేవిధముగా. నాస్తి = లేదు. ఆత్మా=ఎరుక. సంజ్ఞకమ్=గుర్తు. సర్వదృశ్యం=జగత్తు. బాహ్యబ్రహ్మేతి=బట్టబయలైన బ్రహ్మమును. నిశ్చయం=శాశ్వతమైనది.

**తాత్పర్యము :** ఆత్మ అనే గుర్తువలన ఈ స్థూలదేహము, ప్రాణము ఉన్నట్లుగా ఎరుగుతున్నాము. బ్రహ్మములో ఈ ఆత్మకానీ, జగత్తు కానీ లేనే లేదని నిజంగా నమ్మినవారికి బట్టబయలైన బ్రహ్మమే శాశ్వతమైనదని దృఢపడగలదు.

**భావార్థము :** అధ్యారోపవాదము వలన ఏర్పడిన ఈ జగత్తులో ప్రాణముతో కూడుకున్న ఈ దేహము ఆత్మ వలన ఏర్పడినట్లుగా భావిస్తున్నాము. జగత్తు లేనిదైనపుడు ఈ దేహము కూడా లేనిదే అవుతుంది. పంచతన్మాత్రల వలన పంచభూతములు ఆకాశము-వాయువు-అగ్ని-జలము-పృధివి-కలిగినట్లు చెప్పబడుతుంది. ఈ పంచతన్మాత్రలు ప్రణవమయమైన త్రిగుణములలో కలిగినవి. సత్వరజస్తమోగుణములు ప్రణవ ఝూంకారములు. ప్రణవము శుద్ధ ఎరుక జనితమైనపుడు – ఎరుకను నిరసించే బ్రహ్మవేత్తకు ఎరుక సంభరితమైన యీ అనువంశిక క్రమము కూడా

లేనిదే-కాని-ఉన్నట్లుగా భ్రమవలన తోచబడుతుంది అని స్పష్టమైన అనంతభావము ఏర్పడును. ఆ విధముగా బట్టబయలైన బ్రహ్మమే ఉన్నట్లు-ఎరుక ప్రపంచము లేనట్లు భావించవలెనని ఈ శ్లోకము చెప్పుతుంది.

**శ్లో॥ జ్ఞాన మానందకం నాస్తి ఇత్యుక్తం మూఢమానవై ।**
**భ్రాంతిమూల మిదం జ్ఞానం జ్ఞానం భ్రాంతిస్తు నిశ్చయమ్ ॥**

**అర్థము :** జ్ఞానమానందకం=జ్ఞానము వలన ఏర్పడిన ఆనందం. ఇత్యుక్తం=ఆవిధంగా తగియున్నది. భ్రాంతిమూలం=భ్రాంతి ఆధారమువలన, ఇదం = ఈ.

**తాత్పర్యము :** సత్వ జ్ఞానము వలన కలిగిన ఆనందమే బ్రహ్మముగా భావించుట అజ్ఞానమే! ఆనందానికి కారణము జ్ఞానమైనట్లుగా, జ్ఞానమునకు కారణము భ్రాంతియైవున్నది. కాబట్టి సత్వ జ్ఞానము భ్రాంతిలక్షణముగా గుర్తించవలెను.

**భావార్థము :** బ్రహ్మము యొక్క నిజభావము ఎరుగని వారు సత్తు-చిత్తులను సంధానపరచి, అందునుంచి ఉత్పన్నమైన ఆనందమునే (సచ్చిదానందమునే) బ్రహ్మమని భావించుట అజ్ఞానమని చెప్పబడింది. సత్తు అనగా పరమాత్మభావమైన శివతత్త్వము. చిత్తు అనగా జీవాత్ముడు. జీవుడు కర్మవలన కట్టుబడి వున్నాడని, శివతత్త్వము శుద్ధమై వెలుగొందుచున్నాడని శివజీవులను విడదీశారు. సాధకుడు అంతర్బహి వ్యాపారములను శుద్ధిచేసి, దేహసాధనలు-మనోసాధనల వలన చిత్తమును చీకాకుపరచి-దానిని లొంగదీసుకొని, సహస్రారమునందున్న శివతత్త్వముతో సంధాన పరచినపుడు దేహేంద్రియములనే మరచి, తేజోమయుడైన శివస్వరూపములో మునిగి తేలియాడుతూ ఆనందమయుడై యున్న శివజీవైక్య సంధానమునే సచ్చిదానందమని అంటారు. ఈ సచ్చిదానంద భావము కూడా బట్టబయలైన బ్రహ్మ భావము కాదని యిందులో నిర్ధారించబడింది. అది అజ్ఞాన మానవులకోసమే చెప్పబడింది కాని అతీత భావసంపన్నులైన అచల మార్గానుసారులకు చెప్పబడినది కాదు. ఎందుకనగా -ముందుభాగములో చెప్పినట్లుగా జ్ఞానమనే మూలవిత్తు ఉండడం వల్లనే ఆనందం అనే ప్రక్రియను అనుభవించ గలుగుతున్నాము. జ్ఞానమనే స్పందన లేనపుడు ఆనందమే ఉండదు. ఇక జ్ఞానము అనే గుర్తు భ్రమవలన కలుగుతుంది కాబట్టి-భ్రమ, భ్రాంతికి లోనుకానివారు జ్ఞానము వలన ఏర్పడిన సచ్చిదానంద భావమును కూడా నమ్మరు.

**శ్లో॥ జ్ఞాన త్సంజాయ తానందం ఆనందం భ్రాంతి లక్షణం।**
**సత్యం జ్ఞాన మనంతంచ మాయాగుణ మితిశృణు ।**
**జ్ఞాన మానందగ్ం నాస్తి ఇతి వేదాంత నిశ్చయమ్ ॥**

**అర్థము :** జ్ఞానత్వంజాయత=జ్ఞానమనే తెలివి వలన కలిగినటువంటిది. భ్రాంతి=భ్రమవలన కలిగిన గుణము. అనంతంచ=అయిపోయిన తరువాత. శృణు=వినుము. నిశ్చయమ్=నిర్ణయించబడినది.

**తాత్పర్యము :** తెలివి వలన కలిగిన ఆనందం భ్రాంతి లక్షణంగా చెప్పబడింది. నిజము తెలియాలంటే జ్ఞానము విడచి పెట్టాలి. జ్ఞానములో మాయాగుణమున్నది. కావున జ్ఞానము - ఆనందము -రెండునూ విడచిపెట్టమని వేదాంతము చెప్పుచున్నది.

**భావార్థము :** జ్ఞానములో ద్వంద్వప్రకృతులున్నవి. అందువలన జ్ఞానము మాయతో పోల్చబడింది. త్రాడులో పామును చూసినపుడు "పాము" అని భావించినది ఈ జ్ఞానమే! తిరిగి త్రాడుగా గుర్తించినది కూడా ఈ జ్ఞానమే ! ఒకటి అజ్ఞానమైతే రెండోది విజ్ఞానమైంది. అనగా జ్ఞానము కూడా ఒకప్పుడు తప్పుగానూ-ఇంకొకప్పుడు ఒప్పుగానూ గుర్తిస్తుంది. అందుకు కారణము-అందులో మాయాగుణము ఉందుట వలన నిజమును గుర్తించలేక, అటూఇటు ఊగుతుంది. కాబట్టి దానికి ద్వయదోషాలున్నాయి. ద్వయదోషాలున్నది విసర్జనీయమే కాని స్వీకరించకూడదని వేదాంతము చెప్పుచున్నది. అందువలన జ్ఞానము-ఆనందమూ రెండు కూడా విసర్జించితేనే బట్టబయలు స్పష్టమగును.

**శ్లో॥ సముద్రే భంగ ఫేనాది బుద్బుదానిచ సర్వతః ।**
**యధా నశ్యం యథాజాతం తథా సర్వం చరాచరం ॥**

**అర్థము :** భంగ=విరుగుట. ఫేనాది=అలలుమొదలగునవి. బుద్బుదమ్=నీటిబుడగలు. నశ్యం=నశించుట. జాతం=పుట్టుట. చరాచరం=కదిలేవి, కదలలేనివి.

**తాత్పర్యం :** సముద్రము అలల వలన విరుచుక పడినపుడు గాలిబుడగలు ఉత్పన్నమౌతున్నాయి. అవి నీటివలన పుట్టి నీటిలోనే లయమైనట్లు, ఈ చరాచర ప్రపంచమంతా తనకుతానే పుట్టి-తనకుతానే నశించుచున్నది.

**భావార్థము :** ఏదైనా తనకు తానే పుట్టి తనకు తానే ఏవిధముగా నశించుచున్నదో అనుభావము స్పష్టము చేయడానికి సముద్రము ఉదహరణగా తీసుకున్నారు. సముద్రములో నీరు మాత్రమే ఉందికాని అందులో బుడగలు ప్రత్యేకంగా ఉండవు. కాని ఆ సముద్రములోని నీటికి గాలి వలన చలన శక్తి కలిగి విరుచుకొని పడినపుడు, ఆ నీటికణములే బుడగలుగాను, కెరటములుగాను మారి, వేరొక ఆకారము సృష్టించుకొని, తిరిగి

అందులోనే లయం అవుతున్నాయి. మధ్యలో పుట్టిన ఆకారం తిరిగి మధ్యలోనే నాశనమైపోతుంది. అదేవిధముగా తనలోచిత్త చంచలత్వం వలన భ్రమకులోనై, ఒక లేని ఆకారం సృష్టించుకొంటుంది. ఆవిధంగా మధ్యలో సృష్టించుకున్నది, తిరిగి మధ్యలోనే నాశనం కాక తప్పదు. తుదకు దృశ్యప్రపంచంగా గోచరిస్తున్న ఈ చరాచరమంతా అధ్యారోపవాదముగా బ్రహ్మమందు లేకనే కలిగి-లేకనే పోతుంది. బట్టబయలైన బ్రహ్మము మాత్రము శాశ్వతంగా ఉంటుంది. అని భావము.

**శ్లో॥ బాహ్యా మధ్యేచ జాతంతు బాహ్యా మధ్యేచ నశ్యతి ।**
**సముద్రే మత్స్య కూర్మాద్యాః యథా చరంతి జంతవః ॥**

**అర్థము :** బాహ్యా=బట్టబయలు. జాతంతు=పుట్టుచున్నవి. నశ్యతి=నశించుచున్నవి. కూర్మః= తాబేళ్ళు.చరంతి=మనుగడ సాగించుచున్నవి.

**తాత్పర్యము :** సముద్రములో మత్స్యసంతతి అగు చేపలు-తాబేళ్ళు ఏవిధముగా అందులోనే పుట్టి, అందులోనే నాశనమగుచున్నవో, అదేవిధముగా బట్టబయలందు చరాచరములు పుట్టి-నశించుచున్నవి.

**భావార్థము :** బట్టబయలందు భ్రాంతివలన కలిగే సర్వచరాచరములు ఏవిధముగా కల్పించబడి తుదకు కానరాకుండా అయిపోతున్నవో అనుదానికి ఉపమానము ఇందులో చెప్పబడింది. సముద్రములో జీవకణములు లేనప్పటికీ జీవధారులైన చేపలు-తాబేళ్లు పుట్టి-కొంతకాలము మనుగడ సాగించి, తుదకు అందులోనే నాశనమైపోతున్నాయి. ఇక జీవశక్తి ఎక్కడినుంచి వచ్చిందో, అక్కడికే పోయి, మధ్యలో కలిగిన భౌతిక ఆకారం భౌతికంలోనే కలసిపోయిందని చెప్పడానికి ఈ ఉదహరణ తీసుకున్నారు. అదేవిధముగా భౌతికము కూడా ఒకప్పుడు లేకుండా అయిపోతుంది. ఇక మిగిలింది బట్టబయలైన బ్రహ్మమే !

**శ్లో॥ తథా చరతి బాహ్యస్య మధ్యే సర్వం చరాచరం ।**
**బాహ్యం సర్వం గతనిత్యం అచలం చాస్యతే స్సదా ॥**

**అర్థము :** తథా=ఆవిధముగా. చరతి=చరించుచున్నవి. సర్వం=అన్నిటితో కూడుకున్న జగత్తు. గత=గతించగా. అస్య=అదియే. సదా=ఎల్లప్పుడు.

**తాత్పర్యము :** పై చెప్పిన విధముగా బట్టబయలైన బ్రహ్మమందు సకల ప్రపంచము మనుగడ సాగించి నప్పటికీ, సర్వము గతించిన తరువాత మిగిలిపోయినది బ్రహ్మమే !

**భావార్థము :** ఈ దృశ్య ప్రపంచము పుట్టినది కావున గిట్టకమానదు. బట్టబయలులో సర్వజగత్తు మనుగడ సాగిస్తుదని భ్రమించి నప్పటికీ, దాని ఉనికి కోల్పోయినపుడు జగత్తు లేనిదే అవుతుంది. సముద్రము కలిగినపుడు అందులో జలచరములు లేవు. ఆతరువాత అందులో కలిగాయి. అనగా మొట్టమొదట లేనివి, అందులోకలిగి, తుట్టతుదకు లేకుండా అయిపోయాయి. అదేవిధముగా బ్రహ్మమందు లేని జగత్తు బ్రహ్మముతోపాటు శాశ్వతంగా ఉండక, మధ్యలో పుట్టినది మధ్యలోనే నశిస్తుందని మిథ్యావాదము ప్రస్ఫుటము చేయబడింది. బ్రహ్మము శాశ్వతము-జగత్తు అశాశ్వతము అని దృఢపరచడానికి ఈ విధముగా ఎన్నో ఉపమానాలు-ఉదహరణలు ఈ ఉపనిషత్తులో చెప్పబడుతున్నాయి.పాఠకులు ఈ సారాంశము తీసుకొని సత్యమైనదేదో, అనిత్యమైనదేదో గ్రహించాలని పునరావృతం చేయబడుతుంది.

**శ్లో॥ అంతఃపూర్ణో బహిఃపూర్ణః పూర్ణకుంభ ఇవార్ణవే ।**
**అంతర్బహిశ్చ తద్వ్యాప్తం శివం సర్వగతం శృణుః ॥**

**అర్థము :** అంతః=లోపల. బహిః=వెలుపల. కుంభ=కడవ. ఆర్ణవము=సముద్రము. తత్=ఆయొక్క. శివం=బట్టబయలైన బ్రహ్మము. సర్వగతం=అంతయు నిండియున్నది.

**తాత్పర్యము :** ఒక మట్టికడవను సముద్రములో ముంచితే దానికి లోపల, వెలుపల ఏవిధముగా నీరు నిండివుంటుందో, అదేవిధముగా బట్టబయలైన బ్రహ్మము జగత్తుకు లోపల, వెలుపల అంతా నిండియున్నదని తెలియనగును.

**భావార్థము :** బట్టబయలైన బ్రహ్మము అంతటా నిండి నిబిడీకృతమై వున్నదని ఈ ఉపమానము ద్వారా నిర్ధాణ చేయబడింది. ఒక మట్టికుండను సముద్రములో ముంచితే, దానికి లోపల, వెలుపల, క్రిందను, మీదను అంతా జలమైపోవును. అదే విధముగా జగత్తుకు లోపల వెలుపల అంతా బట్టబయలైన బ్రహ్మమే నిండియున్నదనుటకు యిది తార్కాణమైనది. ఇక్కడొక సందేహము ఉత్పన్నమవుతుంది. లోపల-వెలుపల అనగా రెండింటికి మధ్యస్థము ఒకటుంటుంది. అపుడు అటు ఒక భాగము-ఇటు ఒక భాగముగా ఖండములై పోతుంది. ఇక ఖండా ఖండములు కాని అఖండ బ్రహ్మమును ఈ విధంగా ముక్కలు చేయడం భావ్యమేనా? అని సందేహం రాకమానదు. ఈ సందేహం ముందుభాగంలో చర్చించబడి సమాధానము చెప్పబడింది. సముద్రములో చేపలు, నీటిలో ముంచిన మట్టి కుండ, యివన్నీ ఉదహరణ పూర్వకంగా ఉపమానములు చెప్పి, బట్టబయలైన బ్రహ్మము కూడా ఆవిధముగా అన్ని దిక్కులందు నిండివున్నదని చెప్పి-అవగాహన, ఆలోచన రావడానికి మాత్రమే చెప్పబడినవి కాని, అన్యం కాదు. దృశ్యప్రపంచం ఉన్నదని, జ్ఞాత వలన గ్రహిస్తున్నపుడు అగోచరమైన బ్రహ్మము కనబడదు. ప్రపంచమే ఉన్నదని అంతకు మించినది లేదని భ్రమలో పడిపోతాము.

ఏవిధంగా భూతప్రకృతితో ప్రపంచం ఏర్పడిందో. అదేవిధముగా మనము కూడా పంచభూత ప్రకృతితోనే ఏర్పడి యున్నందున, మనకు ప్రపంచం తప్ప పరబ్రహ్మము కనబడదు. ఒకజాతి తన స్వజాతిలోనే అంతర్లీనము కాగలదు, కాని, విజాతిలో లీనము కాలేదు. అందువలన మనకు దృశ్యప్రపంచం తప్ప యితరము కనబడదు. ఆవిధంగా కనబడని వస్తువుని కనిపించే వస్తువుతో సామ్యముచేసి ఉదహరణ పూర్వకంగా చెప్పడానికే ఇటువంటి ఉపమానములు చూపించారు. అంతే కాని సముద్రము ఎప్పుడూ బట్టబయలుకు సాటిరాదు. మట్టి కుండకూడా జగత్తుతో పోల్చబడదు. ఇది కేవలం అవగాహన కోసం చెప్పబడింది. ఒక చిన్న అబ్బాయికి చంద్రుని చూపించి అది గుండ్రముగా ఉన్నదని చెప్పాలంటే ఒక బంతిని చూపిస్తాము. బంతి మాదిరిగానే చంద్రుడున్నాడని సారూప్యము కనబరుస్తాము. అంతే కాని బంతి చంద్రుడు కాదు, చంద్రుడు బంతికాదు.

ఆవిధముగా మట్టికుండకు అన్నివైపులా నీరు ఉన్నట్లుగా పరిపూర్ణ పరబ్రహ్మము అన్నివైపులు నిండియున్నది. అందులో లేకనే ఉన్నట్లు తోచబడుచున్న జగత్తు లేనేలేదు అనిభావము !

**శ్లో॥ సర్వం బాహ్యగతం నిత్యం జ్ఞానం నాస్తీతి నిశ్చయం !**
**తదేవ జాత మిత్యుక్తం తదేవ నశ్యతి శృణుః !**

**అర్థము :** బాహ్యగతం=బట్టబయలే బ్రహ్మమైయున్నది. జ్ఞానం=గుర్తించే ఎరుక. తదేవ=అదేవిధముగా.

**తాత్పర్యము :** బట్టబయలైన బ్రహ్మమే అంతటా నిండియున్నది. అంతేకాని, జ్ఞాన సముదాయము లేనేలేదు. ఏదైతే పుట్టుచున్నదో, అది గిట్టక తప్పదు. ఎరుక పుట్టీ చనిపోతుంది. కాబట్టి అది లేనిదిగా భావించాలి.

**భావార్థము :** ఏ అంశము వలన ఉత్పత్తి జరుగుచున్నదో, అదేవిధంగా అంతము కూడా జరుగుతుంది. ఈ జనన మరణాలు ప్రజ్ఞాన మనే శుద్ధ చైతన్యము వలన జరుగుతున్నట్లు-అ చైతన్య మాత్రుడే గుర్తించి, చెప్పుకుంటున్నాడు. చైతన్య ప్రభావము ఒక ఆవరణమునకు మాత్రమే పరిమితమై వుంది. అంతకు మించి, ఆ ఆవరణముదాటి చూడలేదు. అందుకే సముద్రములో పుట్టిన చేపలు సముద్రములోనే గతిస్తున్నాయి. ఆ హద్దులు దాటి అవిపోలేవు. అదేవిధముగా ఎరుక జగత్తుకు కూడా హద్దులు (ఆవరణం) ఉన్నాయి. ఇది కూడా ఆ ఆవరణంలోనే పుట్టీ గిట్టుతున్నాయి. దీనికి నిరావరణమైన బ్రహ్మము తెలియదు. ఈ పుట్టు గిట్టువులతో కూడుకున్న జగత్తు "నాస్తీతి" అనే నిశ్చయానికి ఎపుడు వస్తారో, అపుడే "సర్వం బాహ్యగతం" అనే నిత్యపదమును గ్రహించగలరు.

**శ్లో॥ తస్యాపి కారణం నాస్తి సత్యం సత్యం పునః పునః ।**
**బాహ్యా మభ్యంతరం నాస్తి సర్వం బాహ్యేతి నిశ్చయమ్ ॥**

**అర్థము :** తత్+అపి=అందువలన. పునః పునః=మరల. మరల బాహ్యేతి=బ్రహ్మమే. నాస్తి=లేదు.

**తాత్పర్యము :** పై చెప్పిన కారణము వలన జగత్తు లేనేలేదని మరల మరల చెప్పుచున్నాను. సర్వము బ్రహ్మముచే నిండియున్నందున దానికి ఆది - అంతములు లేవు.

**భావార్థము :** జగత్తు ఉన్నదని చెప్పుటకు తగిన కారణం లేదు. ఎరుక తనంతట తానే ఉద్భవించింది. ఒకరి మూలముగా అది రాలేనందున దానికి మూలములేదని చెప్పబడింది. మూలము లేనిది, ఆధారములేనిది, నిరాధారమే కాబట్టి దానికి నిలకడలేదు. ఉన్నదనుట అసత్యం ! కావున మూలము (ఆధారము) లేని ఎరుక లేనే లేదని నిజంగా నమ్మమని మళ్ళీమళ్ళీ వక్కాణించారు. అయితే, ఆదిమధ్యాంత శూన్యమై అంతటా వ్యాపించియున్నది బట్టబయలైన బ్రహ్మమే అని ధృఢనిశ్చయం కోసం యీశ్లోకములో నిజ నిర్ధారణ చేయబడింది. **"ఆత్మమయం జగత్సర్వం నాత్మనో రన్యత్ కించన !"** ఈ జగత్తు అంతా ఆత్మమయమే కాని, అందుకు మించినది వేరొకటి లేదు అని జగన్నిర్మాణమునకు ఆత్మయే కారణమని శృతులు చెపుతున్నపుడు ఇక ఆత్మ సంభరితమైనది ఏదీ లేని బట్టబయలందు, ఆత్మతో కూడిన జగత్తు ఉన్నదని చెప్పుకొనుట తగదు. అని మళ్ళీమళ్ళీ వక్కాణించబడింది.

**శ్లో॥ నస్నానం నచధర్మంచ నచకర్మం నవర్తనమ్ ।**
**బ్రహ్మ విష్ణాది దేవేశ వందితం పరమశ్శివమ్ ॥**

**అర్థము :** సులభంగా ఉన్నవి.

**తాత్పర్యము :** బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మొదలైన దేవతలచే పూజించబడుతున్న ఈ బట్టబయలైన బ్రహ్మము స్నాన సంధ్యాది కర్మల వలన లభించదు.

**భావార్థము :** బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మొదలైన దేవతలే అధికులని అందరూ పూజిస్తున్నారు. కాని ఆ దేవతలు కూడా బట్టబయలైన పరబ్రహ్మముకే ఆధిక్యత నిచ్చి ఆరాధిస్తున్నారు. సృష్టి క్రమములో చెప్పుకున్నప్పుడు అష్టతనువుల్లో దేవతనువులు నాలుగు ఈ దేవతాస్వరూపులే ! జీవతనువులు నాలుగు దేవతనువులను ఆరాధిస్తే - ఈ దేవతా స్వరూపులు తమకంటే ఉన్నతమైన పరబ్రహ్మమును ఆరాధించడం సహజమే!

నరులకు - సురులకు, దేవాది దేవతలకు కూడా వందనీయమైన బ్రహ్మము స్నాన సంధ్యాది ధర్మముల వలనకానీ, యజ్ఞ యాగాది క్రతు వ్రత కర్మల వలన కానీ, వేష భూషణాల వలన కానీ చిక్కదని వక్కాణించారు. కేవలం అచలగురు సంప్రదాయంలో అఖండమైన గురుబోధ వలన మాత్రమే లభ్యమగునని దీని తాత్పర్యము.

**శ్లో॥ దేహ బాహ్యస్య మధ్యస్య అంతరం వ్యాపితం శివమ్ ।**
**నిర్గుణాంతం నిశ్చలం బాహ్యం సర్వకాలేషు సంస్థితమ్ ॥**

**అర్థము :** బాహ్యస్య=వెలుపల. అంతరం=లోపల. శివం=బ్రహ్మము. నిర్గుణాంతం=సగుణ నిర్గుణములు కానిది. బాహ్యం=మరుగు లేకుండా. సంస్థితమ్=స్థిరముగా ఉన్నది.

**తాత్పర్యము :** పరబ్రహ్మము దేహమునకు లోపల-వెలుపల-మధ్యస్థముగా అంతటా నిండియున్నది. అది సగుణ-నిర్గుణములకు అతీతమై యున్నది. సర్వకాలములందు చలనములేక స్థిరమైవున్నది.

**భావార్థము :** దేహమునకు లోపల వెలుపల మధ్యస్థముగా, పూర్తిగా బ్రహ్మమే నిండి యున్నపుడు దేహము అనునది ఉండనే వుండదు. మొదట దేహము ఉన్నదను కొన్నప్పటికీ - బ్రహ్మభావముతో పూర్తిగా నిండిపోయినపుడు ఇక దేహమునకు - దేహధారికి చోటెక్కడుంది? దేహధారి లేనివాడని రుజువు చేయడానికే యీశ్లోకము మళ్ళీ చెప్పబడింది. ఆ విధముగా సర్వము నిండియున్న బ్రహ్మము గుణరహితమై - నిశ్చలంగా-ఏ మరుగు, అడ్డు, లేకుండా బట్టబయలుగా, స్థిరముగా వుంది. అది దేశ కాలాద్యవస్థలకు లొంగదు-మార్పుచెందదు.

**శ్లో॥ జాగ్రత్స్వప్న సుషుప్త్యాది అవస్థా పంచకం నహి ।**
**షడుర్మి రహితోదేవః షడంగై ర్వర్జిత శ్శివమ్ ॥**

**అర్థము :** అవస్థా పంచకం=ఐదు అవస్థలు. షడుర్మి=ఆరు ఉర్ములు. షడంగ=ఆరు అంగములు. రహిత=లేని. వర్జితం=విడువ వలెను.

**తాత్పర్యము :** పరిపూర్ణ బ్రహ్మమునందు ఐదు అవస్థలు లేవు. ఆరు ఉర్ములు కానీ, ఆరు అంగములు కానీ అందులో లేవు. ఇవన్నీ విడచి వున్నదే శివమని చెప్పబడుచున్న పరిపూర్ణ పరబ్రహ్మముగా తెలియవలెను.

**భావార్థము :** ఎరుక దేహధారులకున్నఅవస్థలు, అంగములు పరిపూర్ణ ప్రరబ్రహ్మమునకు లేవని యిందులో చెప్పబడింది. జాగ్రత్త-స్వప్న-సుషిప్తి-తుర్యము (తురీయయు) -తుర్యాతీతము అను ఐదు అవస్థలు దేహధారులకు ఉన్నవి. మెలుకువలో ఉన్నది

జాగ్రత్త. కలలో ఉన్నది స్వప్నావస్థ. గాఢనిద్రలో ఉన్నది సుషుప్తి. జీవ సంచలనమే కలిగియున్నది తురీయమని ఆత్మానుభూతి మాత్రమే కలిగియున్నది తుర్యాతీతమని ఐదు అవస్థలు ఉన్నవి. అదేవిధముగా దేహ - ప్రాణ - మానసములకు ఆరు "ఉర్మ"లున్నవి. ఉర్మి అనగా కప్పబడినది అని అర్థము. చింతపిక్క లోపల తెల్లని పదార్థమున్నప్పటికీ అది గోధుమరంగు పొరతో కప్పబడి గోధుమరంగు గానే కనబడు తుంది. అనగా ఒకదాని సహజత్వము యింకొక దానితో కప్పివేయబడినపుడు "ఉర్మి" అని అంటారు. స్థూలదేహమునకు పుట్టుట-గిట్టుట- అనే ఉర్మి వుంది. ప్రాణమునకు ఆకలి-దప్పిక అని రెండు ఉర్ములు, మానసమునకు శోకము-మోహము అనుఉర్ములు మరుగుపరచబడ్డాయి. ఈ ఆరింటికి "షడుర్ములు" అని వేదాంత పరిభాషలో చెప్పారు. అదేవిధముగా ఆరు అంగములతో మానవ దేహము ఉన్నది. శిరము, కంఠము, ఉరము(గుండె), ఉదరము(పొట్ట), కాళ్ళు, చేతులు అను ఆరు అంగములతో దేహమున్నది. ఇవన్నీ భౌతికమైన మానవ దేహమునకే ఉన్నవి. అచల పరిపూర్ణ పరబ్రహ్మమునకు యివిలేవు.

**శ్లో॥ సర్వకాలే సదావ్యాప్తం సర్వదేశేషు వ్యాపితమ్ ।**
**నిష్కామం నిర్మలం శుద్ధం అచలం శబ్దవర్జితమ్ ॥**

**అర్థము :** సర్వకాలే=అన్ని కాలములందు. నిష్కామం=కోరికలు లేనిది. నిర్మలం=మలినము లేనిది. వర్జితం=విడువబడినది.

**తాత్పర్యము :** శబ్ద వర్జితమైన అచల పరిపూర్ణము శుద్ధముగాను, ఏ మలినము లేకుండా, ఏ కోరికలు లేకుండా, అన్నికాలములందు, అన్నిదేశములందు వ్యాపించి వున్నది.

**భావార్థము :** జగత్తుకు కోరికలున్నవి. పరిపూర్ణమునకు కోరికలు లేవు. జగత్తు కర్మ అనే మలినముతో ఉన్నది. పరిపూర్ణమునకు కర్మ గాని, మలినముగానీ లేవు. అది స్వచ్ఛముగా చలనము లేకుండా శబ్ద-స్పర్శ-రూప-రస-గంధాదులు లేకుండా అచ్చముగా వున్నది. దానికి దేశము-కాలము-వ్యవస్థ అను బేధము లేదు. అన్ని కాలములందు-అన్ని దేశములందు, ఖండము చెందక అఖండ రూపమై వున్నది. అదే ఉత్త బట్టబయలైన అచల పరిపూర్ణ పరబ్రహ్మముగా ఎరుగవలెను.

**శ్లో॥ తేజోంధకార రాహిత్యం బాహ్యాబ్రహ్మ నసంశయః ।**
**సచ్చిదానంద రూపత్వం మాయా ఇత్యభి ధీయతె ॥**

**అర్థము :** తేజోంధకారము=వెలుగు చీకటులు. రాహిత్యం=లేనిది. బాహ్యాబ్రహ్మ= బట్టబయలైన బ్రహ్మము. నసంశయ=సందేహం లేనిది. మాయా=కల్పించబడినది.

ఇతి=ఇదంతయు. అభి=ఉపసర్గ. అభిధీయతే=బుద్ధిని చెరచునది.

**తాత్పర్యము :** బట్టబయలైన బ్రహ్మము. చీకటికాదు, వెలుతురుకాదు. సచ్చిదానందమను శివజీవైక్య సంధానము కల్పితమై మనస్సుని పాడుచేయును.

**భావార్థము:** బట్టబయలు భ్రూమధ్యమున వెలుగు ప్రకాశము కాదు. అట్లని అంధకారము కూడా కాదు. ఎటువంటి ద్వయదోషములు ఉపాధులు లేనిదే పరిపూర్ణము. చిత్తుని చీకాకు పరచి, సత్తుతో కలిపి ఆనందమయునిగా ఉన్నదే బ్రహ్మమనుట దోషపూరితము. శుద్ధమైన సత్తు-మాయవలన కలిగిన చిత్తు కలసినంత మాత్రమున తేజోమయునిగా వెలిగినది శాశ్వతము కాదు. బుద్ధిని స్థిరముగా వుంచకుండా భ్రమకు లోనైన మార్గమే కాని బట్టబయలు దర్శనం కాదని ఋజువు చేయబడినది.

**శ్లో॥ జాతం నాస్తి మృతం నాస్తి నాస్తి జ్ఞానం కదాచన ।**
**ప్రపంచం నాస్తి సర్వత్ర నాస్తి తత్కారణం సదా ॥**

**అర్థము :** జాతం=పుట్టుట. మృతం=మరణించుట. కదాచన=చెప్పబడినది. తత్కారణం=ఆకారణము. వలన.

**తాత్పర్యము :** సర్వమూ నాస్తి అనేకారణము వలన ప్రపంచము లేనిదే అగును. తుదకు జనన మరణాదులు కూడా జ్ఞానము వల్లనే కలుగు చున్నవి కాని, నిజానికి జనన మరణాదులు లేవు.

**భావార్థము :** ఇక్కడ మరల జగత్తు కోసం చెప్పబడినది. జ్ఞానము వల్లనే సమస్తము ఉన్నట్లు భ్రమిస్తున్నాము కాని, జ్ఞానమనెడి ఎరుకను నిరసిస్తే, చావుపుట్టుగలు అనేవే లేవు. ఏదైనా చనిపోయి మళ్ళీ వస్తుందని అంటే. అది మరణించి నట్లుగా కాదు. వచ్చినది మళ్ళీ చస్తుందంటే అది ఉన్నదని చెప్పడానికి వీల్లేదు. కాబట్టి ఉన్నదని గుర్తించినా, లేదని గ్రహించినా జ్ఞానము వల్లనే యీ భేదభావము కలుగుతున్నందున వాస్తవానికి జనన మరణాదులు లేవు. జగత్తే లేనపుడు జననమెక్కడ? మరణమెక్కడ? అంతా బ్రహ్మ మయమే కాని అన్యములేదు. సద్గురు కృపవలన షోడశాక్షరిని తరచినవారికి యీ రహస్యము బోధపడగలదు.

**శ్లో॥ పునః పునః ప్రవక్ష్యామి సాక్షీర్నాస్తీతి నిశ్చయమ్ ।**
**బాహ్యబ్రహ్మేతి నిశ్చత్వ ఇతి వేదాంత డిండిమః ॥**

**అర్థము :** పునః పునః=మరల మరల. ప్రవక్ష్యామి=చెప్పుచున్నాను. సాక్షి=ఎరుక. నాస్తి=లేదు. బాహ్యబ్రహ్మేతి=బట్టబయలైన బ్రహ్మమే. నిశ్చత్వ=నిశ్చలముగా ఉండునది. డిండిమ=ఢక్క

**తాత్పర్యము :** సాక్షి అను ఎరుక లేనిదని, బట్టబయలైన బ్రహ్మమే స్థిరముగా ఉండేదని మరల మరల చెప్పుచున్నాను. ఇదే విషయము వేదాంతులు ఢంకా వాయించి నిర్భయంగా చెప్పుచున్నారు.

**భావార్థము :** సర్వమును గుర్తించే ఎరుకే సర్వసాక్షి. దానికి మూలము లేదు. ఎక్కడినుంచి వచ్చిందో-ఎక్కడికి పోతుందో దానికే తెలియదు. మూలము లేనిదల్లా మూన్నాళ్ళ ముచ్చటతో మునిగిపోవలసిందే! ఇంద్రజాలికుడు అద్భుతాలు కలిగించి చూపిస్తాడు. ఆ తరువాత అవి కనబడవు. అదే విధముగా మాయవలన కలిగినవి మాయమైపోక మానవు. తుదకు ఏదైతే నిశ్చలంగా ఉండివుంటుందో అదే బ్రహ్మమని వేదాంతము చెప్పుతుంది. నిజమైన వేదాంతము యిదేనని ఢంకా వేసి చెప్పవచ్చును.

**శ్లో॥ బహుదా తర్క వాదేన కిం ఫలం కిం గమిష్యతి ।**
**అజ్ఞాన నరకం సిద్ధం అన్యమార్గాను వర్జితమ్ ॥**

**అర్థము :** బహుదా=అనేక విధములుగా. తర్కవాదేన=వాదోపవాదములాడుట వలన. కిం=ఏమి. గమిష్యతి=పొందగలరు. అన్యమార్గములు=బట్టబయలే బ్రహ్మమని నమ్మక యితర మార్గములు.

**తాత్పర్యము :** అనేక విధములుగా తర్కించుకొని, వాదోపవాదము లాడుట వలన నిజాన్ని మరచిపోయి అజ్ఞానమనే పాపము కలుగుతుంది. కావున ఇతర మార్గములన్నీ విడచిపెట్టవలెను.

**భావార్థము :** సాకార-నిరాకార భావజ్ఞులకు ఈ నిర్గుణాతీత భావము నాస్తికత్వంగా కనబడి, అనేక విధాలుగా తర్కించి వాదోపవాదములు చేస్తుంటారు. ఎదురుగా ఒక అకారం కనబడనిదే మనస్సు నిలుపలేనివారు, అంతర్మదనమైన ఆత్మ పరిశోధనే అనంత భావమనుకొనే వారు వాస్తవాని గ్రహించలేరు. ఉన్నది ఉన్నట్లుగా ఎరుగు లేరు. వారు అనేకవిధాలుగా తర్క-వితర్క-కుతర్కములతో విజ్ఞానాన్ని పంచుతారు. విజ్ఞానముకు బదులుగా అజ్ఞానమనే నరకము పొందుతారని ఈ శ్లోకములో చెప్పబడింది. అందువలన ఇతరమార్గములు వదలి అచల మార్గములోనికి రావడం శ్రేష్ఠము.

శ్లో॥ శ్రవణ మనన నిధి ధ్యాస సమాధి భ్రాంతి లక్షణమ్ ।
బ్రహ్మ విశ్వ ద్వయం మిథ్యా ఇతి నిశ్చయమే నహి ।
శిష్యోన్నాస్తి గురుర్నాస్తి నాస్తి జ్ఞప్తి కదాచన ।
ఏ తద్వాక్యో విభోదయాం గురువాక్యేన లభ్యతే ॥

అర్థము : శ్రవణం=వినుట ద్వారా. మననం=పదేపదే మనస్సులో నిలుపుకొనుటద్వారా. నిధి=నిలబెట్టుకొనుట. సమాధి=అంతర్బాహ్యేంద్రియ నిగ్రహపరచి తదాత్మ్యుడై ఉండుట. విశ్వం=జగత్తు. మిథ్య=లేనిది. విభుద=పండితులచే. లభ్యతే=అభించును.

**తాత్పర్యము :** శ్రవణ-మనన-నిధి-ధ్యాస-సమాధి. అను సాధనముల చేత పొందినటువంటి అనుభూతి బ్రహ్మజ్ఞానము కాదు. అది కూడా భ్రాంతి లక్షణమే! బ్రహ్మము-విశ్వము రెండు కూడా లేనటుంటివే. అటువంటి భావమును పొందిన గురుభక్తునకు గురువు-శిష్యులు యిరువురు వుండరు. ఆసమయంలో గురువాక్యమైన -ఏమీలేని-ఏమీకాని స్థితియే లభ్యమగును.

భావార్థము : యోగసాధకులకు అష్టాంగ యోగములున్నవి. యమము - నియమము -ఆసనము-ప్రాణాయామము-ప్రత్యాహారము-ధ్యానము-ధారణ-సమాధి అను ఎనిమిది సాధనల వలన సమాధి స్థితికి చేరుకొందురు. ఇందులో దేహసాధన -మనోసాధన మిళితమైవున్నది. ఈ విధంగా సాధనలు చేసినవారు బాహ్యాంతర్గత నిగ్రహమును సాధించి సమాధి స్థాయికి చేరుకుంటారు. అదే విధముగా సమాధి స్థితికి చేరుకోడానికి ఈ ఐదు మార్గములు కూడా ఉద్బోధించారు. భగవంతుని కోసం చెవులు ద్వారా విని , ఆ విషయములు పదేపది మనస్సులో మననం చేయడం వలన అంతవరకు ఉండిన ఇతర విషయాలు పారిపోయి భగవద్విషయాలే మిగులుతాయి. ఆవిధంగా అంతరంగంలో వాటిని ప్రోదిచేయడమే 'నిధి' అనబడుతుంది. ఇక ఎప్పుడు తలంపుకు వచ్చినా ఆ భగవద్విషయాలే 'ధ్యాస'గా వుంటాయియి. సాధకుడు మొదట మంత్రమును విని (శ్రవణం) దానిని నియమబద్ధంగా "మననం" చేయడం వలన, మంత్రప్రభావము "నిధి"గా మారి, ఇతర విషయాలు అనగా బాహ్యేంద్రియ వ్యాపారము, అంతరేంద్రియ వ్యాపారము అంతా ఉడిగిపోయి, అదేభావములో (ధ్యాస) జగత్తుని మరచిన ఆత్మానందం (సమాధి) పొందుతారు. ఇది నిర్గుణారాధకులకు ఎంతో ముఖ్యమైన సాధన! అయితే ఈ అనంతోపనిషత్తు, పరిపూర్ణ పరబ్రహ్మమైన బట్టబయలుని సమర్థిస్తూ, అటువంటి "సమాధి" స్థితిలో ఉన్నవారు బ్రహ్మ భావము పొందలేక భ్రాంతిలోనే ఉండిపోతారు. అని నిర్ధారణ చేసింది. కాబట్టి సమాధిస్థితి నిజస్థితికాదు. అది భ్రమతో కూడిన భ్రాంతిస్థితి.

ఎవరైతే పరిపూర్ణ భావము కూలంకషంగా నిర్ధారణ చేసుకుంటారో వారికి మూలములేని గుర్తెరుగు శరీరము ఉండదు. తనకు తాను లేనివారై నపుడు, తనతో ఉన్న జగత్తు కాని, జగత్తు లేనిదని బోధించిన గురువు కానీ ఉండరు. ఏ మీలేని బయలులో లేనివారైపోతారు. అందుకే గురుశిష్యులిరువురూ ఉండరని చెప్పబడింది. అపుడు గురువాక్యమైన నిజస్థితి పొందగలరు.

**విశేషార్థము :** ఇందులో గురుశిష్యులిరువురూ లేరని చెప్పినది నిజమే! పంచదశాక్షరీ మంత్రము వలన "జ్వాల కర్పూర సంభవేత్ గురుశిష్య ద్వయోర్నాస్తి" అనే శృతివాక్యాను సారంగా అజ్ఞానమనే శిష్యుడు కర్పూరముగాను, జ్ఞానమనే గురువు జ్వాలగాను ఏకమైనపుడు కర్పూరం మండిపోయి, తుదకు కర్పూరము కానీ, జ్వాలకానీ మిగలనట్లు అజ్ఞానమును దహించిన జ్ఞాన బిందువు కూడా లేకపోతుంది. ఆవిధముగా జ్ఞానాజ్ఞానములు విడచిపెట్టిన వారికి బ్రహ్మము ఉందని కాని లేదని కానీ తెలియబడదు. విశ్వభ్రాంతి పోయినట్లుగానే బ్రహ్మజ్ఞానము కూడా పోతుంది. ఇక మిగిలిన దంతా గురువాక్యమైన తాను లేని స్థితి పొందడమే అని దీని అంతరార్థము.

బయలు ఎల్లకాలం అదే స్థితిలో ఉంటుంది. ఇక మధ్యవచ్చిన మూలములేని గుర్తెరిగే శరీరానికే యిన్ని అవస్థలు ఇన్ని బోధలు కావాలి. అది అశాశ్వతమని ఋజువు చేయడానికే శాశ్వతమైన బట్టబయలు బోధ కావాలి. బయలుభావము ఎదిగిన వారికే మూలములేని సంగతి తెలుస్తుంది. ఇక గుర్తెరిగే శరీరము కలలో ముచ్చట్లుగా నిరూపించిన పంచదశిలో పయనమైన వారికి జ్ఞానాజ్ఞానములనే గురుశిష్యులు కానీ, శాశ్వతము-అశాశ్వతము అనే బ్రహ్మము-జగత్తుకానీ ఉన్నవనే గుర్తు వుండదు. వారు గుర్తురహితులు-అశరీరులు-ఆనందరహితులు!!

**ఇదే అనంతోపనిషత్తు ఉద్బోధించిన అనంత భావార్థము.**
**అర్థము చేసుకున్నవారే అచలురు.**

**శ్లో॥ ఏ తచ్ఛ్రవణ మాత్రేణ విద్యావిద్యాచ నశ్యతి ।**
**బ్రహ్మచారీ గృహస్థోవా వానప్రస్థో యతిస్తథా ॥**
**తేషాం నవిద్యతే జన్మ ఇతి వేదాంత జర్ఘరషే ॥**

**అర్థములు :** ఏతత్=దానిని. శ్రవణ మాత్రేణ=విన్నంతలో. విద్య=జ్ఞానము. అవిద్య=అజ్ఞానము. నశ్యతి=నశించును. తేషాం=అందువలన. జర్ఝరం=ప్రవాహము.

**తాత్పర్యము :** ఇటువంటి ఉత్కృష్టమైన అనంతోపనిషత్ బోధను విన్నంతలో జ్ఞానము, అజ్ఞానము నశించి ఏమీలేని అచల స్థితి పొందుదురు. బ్రహ్మచారులు -గృహస్తులు-వానప్రస్థులు-యతీశ్వరులు-ఎవరైన దీనిని సదా పఠించినచో జన్మరాహిత్యము పొందుదురని వేదాంత బోధనా ప్రవాహము చెప్పుచున్నది.

**భావార్థము :** మూలములేని గుర్తెరుగు శరీరము ఏమీ లేదనే నిజస్థితి పొందాలంటే ఎంతో కష్టపడాలనే భావము వుండనక్కరలేదు. మనకు ఉన్న నాలుగు ఆశ్రమ ధర్మాలైన గృహస్థాశ్రమములో వుండికూడా నిజస్థితి పొందవచ్చును. బ్రహ్మచారిగా వున్నప్పటికీ నిజస్థితికి రావచ్చును. అందుకోసం వేషము కానీ-భాషకానీ మార్చవలసిన అవసరము లేదు. అదేవిధముగా కందమూలములతో బ్రతికే వానప్రస్తులు కాని, నియమనిష్టా గరిష్ఠులైన యతీశ్వరులు కానీ, ఎవరైనా సాధనాపేక్ష వదలి అచలగురువులు ద్వారా బోధరూపముగా విన్నంతలో సర్వభ్రమలు తొలగిపోయి, భ్రమరాహిత్యమైన నిజస్థితి పొందగలరని వేదాంత దుందుభి మ్రోగడమే కాకుండా వేదాంత బోధనా ప్రవాహములు కూడా సాగిపోతున్నాయి. ఆ ప్రవాహములో చిల్లరబోధలు కొట్టుకొనిపోతాయి. జన్మసుకృతం వలన ఎవరికి ఏ ఆశ్రమము లభ్యమైందో, ఆ ఆశ్రమ ధర్మానికి విరుద్ధముగా పోకుండా, సాధారణ మానవుడిగా ఆశ్రమ ధర్మాలు పాటిస్తూ-బోధరూపముగా విని భ్రాంతిని పోగొట్టుకుంటే నిజస్థితి పొందగలరని దీనిభావము. అంతేకాని, ఆశ్రమధర్మాలు వదలి గృహస్థుడు సన్యాసి కాకూడదు. సన్యాసి యతి కానక్కరలేదు. వానప్రస్తుడు గృహస్థుడు కానక్కరలేదు. ఆశ్రమధర్మాలు పాటించడం ప్రపంచానికి అవసరం. భ్రాంతిని విడచే బోధ జన్మతంతువులు పోగొట్టడానికి కావాలి. అందువలన ఆశ్రమధర్మాలు పాటిస్తూ అచలమార్గము పొందాలని దీని అంతరార్థము.

**శ్లో॥ ఏ మానవాః పఠిష్యంతి బాహ్యారూపా భవంతివా ।**
**నిరాకాశం పరం బాహ్యమచలం పరిశిష్యతే ।**
**అస్మిన్నర్థే నసందేహో సత్యం సత్యం పునః పునః ॥**

**అర్థములు :** పఠిష్యంతి=అభ్యసిస్తారో. బాహ్యారూపా=అచలస్థితి భవతు=కలుగును. పరిశిష్యతే=ఆశ్రయించినవారికి అస్మిన్నర్థే=అది కావలెనని అర్థించువారికి.

**తాత్పర్యము :** ఏమానవుడైతే అనంతోపనిషత్తులో చెప్పబడిన ఈ భ్రాంతిరహిత మార్గము అభ్యసిస్తారో, వారు అచలస్థితి పొందగలరు. ఆకాశాది పంచభూతములులేని పరమును గొలిచి బట్టబయలైన బ్రహ్మభావములో నిస్సందేహులుగా ఉండగలరని మరల మరల చెప్పుచున్నది.

**భావార్థము:** చివరగా గ్రంథ ఫలశ్రుతితో పాటు అచలభావముకూడా పొందుపరచబడినది. ఎవరైతే దీనిని అభ్యసిస్తారో వారికి నిజస్థితి అయిన జన్మరాహిత్యము సిద్ధించగలదని, అట్టివారే "బాహ్యారూపా భవంతివా" అనగా ఏమీలేని-ఏమీకాని బయలు భావము పొందగలరని, అదే నిజస్థితి అని చెప్పబడింది. ఇటువంటి భ్రాంతిరహిత మార్గము కావలెనని కోరివచ్చిన వారికి, అచల గురువులను ఆశ్రయించిన వారికి, సందేహ రహితమైన సత్యమార్గము లభించగలదని నొక్కి వక్కాణించబడింది.

**ఇతి శ్రీ అనంతోపనిషత్సమాప్తా శాంతి శ్శాంతి శ్శాంతిం భవతి**

**అనంతోపనిషత్తు ఇక్కడితో సమాప్తమైంది.**

**సర్వం సద్గురు చరణార విందార్పణమస్తు !**

ఇది

శ్రీమద్బృహద్వాశిష్ఠ సిద్ధాంత నిర్ధారణోద్ధారక

శ్రీ శివరామ దీక్షితాచల గురుపరంపరం

శ్రీమద్భాగవత కృష్ణచంద్ర శాఖావృతమైన

అచలబోధాచార్య శ్రీ భీంపల్లి గడ్డెయ

దేశికేంద్రులవారి శిష్యరత్నమైన పూర్ణ

బోధాచార్య శ్రీ మోసా పోతయ

దేశికేంద్ర పోలమమలాంబల

కనిష్ఠ పుత్రుడు చక్రపాణి

ఆచార్యులచే వ్రాయబడిన

అనంత భావార్థము

**సర్వం సంపూర్ణం.**

# వ్యాఖ్యాత క్షరాక్షర విలక్షణ శ్రీ మోసా చక్రపాణి ఆచార్యులు

**జననం : తే. 26-10-1934**



**జననీ జనకులు :** శ్రీమతి పోలమమలాంబ సమేత శ్రీ మోసా పోతయ దేశికేంద్రులు

**గురువు :** మాతాజీ పోలమమలాంబ

**బోధస్థితి :** అగ్రసోదరులు నిర్గుణాతీత శ్రీ మోసా వాసుదేవరావాచార్యులు.

**చదువు :** టీచర్ ట్రైనింగ్ 1952-1954 (వమరవిల్లి)
మెకానికల్ డిప్లమా 1959-1962 (కలకత్తా).

**ఉద్యోగము :** ఎలిమెంటరీ స్కూలు టీచరు 1954-1959 (అక్కుపల్లి).
హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్. 1959-1962 (కలకత్తా).
హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్. 1962-1965 (రొర్కెలా).
కోరమాండల్ ఫెర్టిలైజర్సు లిమిటెడ్. 1965-1985 (విశాఖపట్నం).
రాస్కోఆయిల్ రిఫైనరీ. 1985-1994 (లిబియా) (ఆఫ్రికాఖండంలో వుంది).

**రచనలు :** 1) దేశికేంద్రుల భాష్యం 2) త్రిగుణ సంవాదం 3) పూర్ణానంద చరితమ్ 4) భక్తవిజయం 5) శుకబ్రహ్మ హృదయమునకు తాత్పర్యం, ఇంకా పలువురి గ్రంథాలు నవరించి ప్రచురించారు.

**సన్మానాలు :** కొన్ని దీక్షిత సంప్రదాయ పీఠముల నుండి సన్మాన సత్కారములతో బిరుదు ప్రదానములు కలవు.

**సేవలు :** 1) అచలబోధాచార్య శ్రీ భీంపల్లి గడ్డెయార్య కేంద్రభక్త సమాజం (రిజిష్టర్డు)నకు కార్యదర్శిగా 28 సంవత్సరాలనుండి.
2) పూర్ణగురు భక్త సమాజం (బైపల్లి)కి పీఠాధిపతిగా 35 సంవత్సరాల నుండి.